# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 08 సంచిక :279 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: మంగళవారం 09-01-2024 | పేజీలు:4 వెల: 2.00


## ఇంద్రకరణ్ మేనల్లుడికి నోటీసులు

హైదరాబాద్, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మేనల్లుడు అగ్రజ్ రెడ్డికి కేపీహెచ్‌బీ పోలీసులు 41 సీఆర్పీసీ నోటీసులు జారీ చేశారు. అగ్రజ్‌రెడ్డి మోతాదుకు మించి మద్యం సేవించినట్లు గుర్తించారు. విచారణకు సహకరించాల్సిందిగా అగ్రజ్‌రెడ్డికి పోలీసులు 41 సీఆర్పీసీ నోటీసులు జారీ చేశారు.అసలేం జరిగిందంటే.. కేపీహెచ్‌బీ కాలనీ ఫోరనీ మాల్ సర్కిల్ వద్ద ఓ కారు బీభత్సం సృష్టించింది. మద్యం మత్తులో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మేనల్లుడు అగ్రజ్ రెడ్డి హోండా సిటీ కారు.. ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడ్డవారిని పోలీసులు స్థానిక ఆస్పత్రికి తరలించారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాద సమయంలో కారులో నలుగురు వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు. గచ్చిబౌలిలో ఓ పబ్లో పార్టీ చేసుకొని తిరిగి జీడిమెట్ల వైపు వెళుతుండగా అగ్రజ్‌రెడ్డి ఈ ప్రమాదానికి పాల్పడ్డాడు.

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు..

## బిల్కిస్ బానో రేపిస్టులు మళ్లీ జైలుకే..



న్యూఢిల్లీ: గుజరాత్ సర్కార్‌కు షాకిచ్చింది సుప్రీంకోర్టు(సుప్రీం కోర్ట్). బిల్కిస్ బానో కేసులో అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పును వెలువరించింది. ఆ కేసులో 11 మంది రేపిస్టులను ముందస్తుగా విడుదల చేయాలని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. గుజరాత్ సర్కార్ ఇచ్చిన క్షమాభిక్షను కోర్టు రద్దు చేసింది. గుజరాత్ ప్రభుత్వానికి ఆ అధికారం లేదని ఇవాళ సుప్రీం ధర్మాసనం పొందింది జస్టిస్‌బీవీ నాగర్నత, ఉజ్వల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసులో ఇవాళ తీర్పు వెలువరించింది. 11 మంది అత్యాచార నిందితుల విడుదలను సవాల్ చేస్తూ బిల్కిస్ బానో వేసిన పిటీషన్‌కు అర్హత ఉందని ఇవాళ సుప్రీంకోర్టు చెప్పింది.రేప్ నిందితులకు క్షమాభిక్ష పెట్టే అర్హత గుజరాత్ ప్రభుత్వానికి లేదని, ఆ కేసులో అటువంటి ఆదేశాలు ఇచ్చే అధికారం మహారాష్ట్ర సర్కారుకు ఉందని, ఎందుకంటే అక్కడే ఆ కేసులో విచారణ జరిగిందని కోర్టు అభిప్రాయ పడింది. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానో రేప్‌కు గురైంది. ఆ సమాజంలోనే ఆమె కుటుంబం కూడా కోల్పోయింది. ఆ కేసులో శిక్ష పడ్డ 11 మంది నిందితులను 2022లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదల చేశారు.క్షమాభిక్ష ద్వారా రిలీజైన వారిలో జశ్వంత్ నాయి, గోవింద్ నాయి, శైలేష్ భట్, రాధేశ్యామ్ షా, బిపిన్ చంద్ర జోషి, కేశరిభాయ్ వోహనియా, ప్రదీప్ మోర్ధియా, బాకాభాయ్ వోహనియా, రాజుభాయ్ సోని, మితేశ్ భట్, రమేశ్ చందన ఉన్నారు. జైలులో 14 ఏళ్ల శిక్ష అనుభవించిన తర్వాత రిలీజైనట్లు గుజరాత్ హోంశాఖ కార్యదర్శి రాజ్ కుమార్ గ'తంలో తెలిపారు. రిలీజైన తర్వాత ఆ 11 మందికి హీరోల తరహాలో వెల్కమ్ దక్కింది. అయితే రిలీజ్‌ను సవాల్ చేస్తూ బిల్కిస్ బానోతో పాటు మరికొంత మంది సుప్రీంను ఆశ్రయించారు.ఇవాళ విచారణ సమయంలో జస్టిస్ నాగరత్న .. గుజరాత్ ప్రభుత్వం వైఖరిని తప్పుపట్టారు. మహారాష్ట్ర ప్రభుత్వ అధికారాలను గుజరాత్ అపహ'రించినట్లు ఆమె తీర్పులో పేర్కొన్నారు. క్షమాభిక్షను ఇవ్వడం అంటే అధికారాలను గుజరాత్ సర్కార్ కిడ్నాప్ చేసినట్లే అని అన్నారు. మహారాష్ట్ర అధికారాన్ని గుజరాత్ లాగేసుకున్నట్లు ఆమె తన తీర్పులో వివరించారు. అయితే గుజరాత్ సర్కార్ తన పరిధిలో ఉన్న అధికారాన్ని వాడుకున్నట్లు కోర్టు ప్రవేశపెట్టింది. గుజరాత్ సర్కార్ ఇచ్చిన క్షమాభిక్షను రద్దు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు ఈ తీర్పులో వెల్లడించింది.ఒక వేళ రేప్ కేసు నిందితులు చట్టప్రకారం క్షమాభిక్ష పొందాలంటే, వాళ్లు మళ్లీ జైలుకు వెళ్లాల్సి ఉంటుందోని కోర్టు విచారణ. రెండు వారాల్లోగా మళ్లీ నిందితులందరూ జైలులో హాజ'రవ్వాల'ని సుప్రీంకోర్టు ఆదేశించింది. తీర్పును డ్రాఫ్ట్ చేసిన జస్టిస్ భుయాన్‌కు జస్టిస్ నాగరత్న థ్యాంక్స్.

## ఆర్థిక అసమానతలు పెరగడం వల్ల సమాజానికి మంచిది కాదు

హైదరాబాద్,ఆర్థిక అసమానతలు పెరగడం వల్ల సమాజానికి మంచిది కాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెూటల్ తాజ్ కృష్ణలో ప్రముఖ రచయిత శ్యామ్ పిట్రోడ రచన చేసిన ప్రపంచానికి కొత్త రూపం ఇద్దాం కదలిరండి అనే పుస్తకాన్ని మాజీ కేంద్ర మంత్రి ఎం.ఎం పల్లంరాజు, మాజీ పార్లమెంటు సభ్యులు మధుయాష్కి గౌడ్ తో కలిసి భట్టి ఆవిష్కరించారు.అనంతరం భట్టి మాట్లాడుతూ టెలి కమ్యూనికేషన్ విప్లవానికి నాంది పలికిన ప్రముఖ రచయిత శ్యామ్ పిట్రోడా తనకు స్ఫూర్తి దాయకులన్నారు. ప్రముఖ రచయిత శ్యామ్ పిట్రోడా రచన చేసిన ప్రపంచానికి కొత్త రూపం ఇద్దాం కదలిరండి అనే పుస్తకం దేశంతో పాటు సమాజాన్ని మార్చి వేస్తుందన్న నమ్మకం ఉన్నదని తెలిపారు. ఆర్థిక అసమానతలు పెరగడం వల్ల సమాజానికి మంచిది కాదని ఇంక్లీజీవ్ గ్రోత్ బయట ఉన్న ప్రజలను ఇంక్లీజీవ్ గ్రోత్ లోకి తీసుకురావాలని ఈ పుస్తకంలో చాలా విశ్లేషణాత్మకంగా చెప్పారు. సమాజ హితం కోసం వారు చేస్తున్న రచనలు చాలా స్ఫూర్తిదాయకం చైతన్యవంత మైనవన్నారు. ఈ పుస్తక ఆవిష్కరణ




కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, మాజీ డిజిపి సాంబశివరావు, క్వార్డ్ వైర్లెస్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ సి.ఎస్.రావు, ఈ పుస్తకాన్ని తెలుగులో అనువాదం చేసిన పూలదాసు నరసింహారావు, సంపాదకులు డాక్టర్ డి. చంద్రశేఖర్ రెడ్డి గార్లు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్‌లో మనకే గెలుపు అవకాశాలు



హైదరాబాద్,జనవరి8: 2023 అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలిస్తే నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు . తెలంగాణ భవన్‌లో నిజామాబాద్ లోక్‌సభ స్థానం సన్నాహక సమావేశంలో మాట్లాడిన కేటీఆర్... కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి విజయం సాధించిందని విమర్శించారు. ఇప్పుడు వాటి అమలు చేయలేక సాకులు వెతుకుతోందన్నారు. నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలిస్తే బిఆర్ఎస్ పార్టీ ఓట్ల వారిగా నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో మొదటి స్థానంలో ఉందన్నారు కేటీఆర్. కాంగ్రెస్, బీజేపీ కన్నా బీఆర్ఎస్ ముందు వరుసలో ఉందని తెలిపారు. అయితే రాజకీయ పరిణామాలు చూస్తే లోక్‌శభ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ ఫలితాలతో సంబంధం లేకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల ప్రాతినిధ్యం కోసం గట్టిగా కష్టపడాలన్నారు కేటీఆర్. రానున్న ఎన్నికల్లో కొట్లాడితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. భారత రాష్ట్ర సమితికి ఎన్నికల్లో గెలుపు ఓటములు కొత్త కాదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవడానికి అడ్డగోలుగా ఇచ్చిన హామీల సంఖ్య 6 గ్యారంటీలు కాదని 420 హామీలని విమర్శించారు కేటీఆర్. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పలు హామీలపైన మాట దాటేస్తోందని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగ భృతి ఇవ్వలేమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తప్పించు కునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. అప్పులు, శ్వేత పత్రాల పేరుతో తప్పించుకునే డ్రామాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల కోసం ఉద్దేశించిన అనే సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు కేటీఆర్. ఇప్పటికే నియోజకవర్గానికి 3,000 మందికి ఇచ్చిన గృహ లక్ష్మి లబ్దిదారుల ప్రయోజనాలను పట్టించుకోకుండా ఆ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని ప్రకటించిందని తెలిపారు. దళిత బంధు లబ్దిదారుల ఎంపిక పూర్తైన తర్వాత దానిపైన స్పందించడం లేదని వెల్లడించారు. దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి ఇలా ఇతర సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేస్తే ఆయా లబ్దిదారులతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. పేదలు, దళితులు, బీసీల ప్రయోజనాలకు దెబ్బకొట్టేలా కుట్ర చేస్తే ఊరుకోబోమన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రతిరోజు ఎంతమంది రైతులకు డబ్బులు వారి ఖాతాల్లో వేశామో ప్రజలకి అధికారికంగా వివరించే వాళ్లమని తెలిపారు కేటీఆర్. కానీ రైతుబంధు డబ్బులు వేయకుండా, కాంగ్రెస్ ఇప్పుడు మభ్య పెట్టే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. ఈ సంక్షేమ తెలంగాణలో ప్రభుత్వ పథకానికి ప్రజలను లైన్లలో నిలబెట్టి అందించిందో ప్రజలు ఆలోచించాల న్నారు కేటీఆర్. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇబ్బంది పెట్టేలా లైన్లో నిలబెట్టే దుస్థితికి కాంగ్రెస్ తీసుకువచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అస్తవ్యస్త పనితీరును, పరిపాలనను ఎప్పటికప్పుడు ఎండగట్టేలా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. ఎన్నికల్లో పార్టీ పని తీరుపరంగా కూడా కొన్ని మార్పు చేర్పులు అవసరం అన్నారు కేటీఆర్. పార్టీ కార్యకర్తగా ఆకాంక్షలకు అనుగుణంగా కచ్చితంగా మార్చుకుం టామని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం ఢిల్లీలో గులాబీ జెండా ప్రాతినిధ్యం ఉండాల్సిందేనన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది గతంలో ఆయన ఇప్పుడైనా భవిష్యత్తులో అయినా భారత రాష్ట్ర సమితి మాత్రమే అన్నారు.

## ఢిల్లీ గజగజ..ఆలస్యంగా నడుస్తున్న రైళ్లు..

న్యూఢిల్లీ, దేశంలో చలితీవ్రత (కోల్డ్ వేవ్) పెరిగింది. ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలపై (ఉత్తర భారతదేశం) చలి పంజా విసురుతోంది. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు చలికి గజగజ వణికిపోతున్నారు. చలికి తోడు ఆయా రాష్ట్రాలను పొగమంచు కమ్మేసింది.ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీ (ఢిల్లీ)ని చలిగాలులు వణికిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు పడిపోవటంతో జనం ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 5.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. చల్లటి వాతావరణానికి తోడు రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగ మంచు (దట్టమైన పొగమంచు) కమ్మేసింది. దీంతో విజిబిలిటీ తక్కువగా ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పొగమంచు కారణంగా ఢిల్లీకి రాకపోకలు సాగించే సుమారు 20 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు (రైళ్ల ఆలస్యం) అధికారులు తెలిపారు.

మరో రెండు రోజులు ఇదే పరిస్థితి

మరోవైపు రాబోయే రోజుల్లో ఢిల్లీ సహా పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ సహా ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో చలి తీవ్ర అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. 'రాబోయే రెండు రోజుల్లో పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, రాజస్థాన్‌లలో కోల్డ్ డే నుండి తీవ్రమైన కోల్డ్ డే పరిస్థితులు కొనసాగే అవకాశం ఉంది' అని ఐఎండీ ఓ ప్రకటనలో పేర్కొంది. అదేవిధంగా జనవరి 8 - 10 మధ్య రాజస్థాన్, పశ్చిమ మధ్యప్రదేశ్‌లో ఉరుములతో కూడి వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉంది.

పాఠశాలలకు సెలవు..

మరోవైపు చల్లటి వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఐదు పాటు పాఠశాలలను మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల'తో పాటు గుర్తింపు పొందిన



ప్రైవేట్ పాఠశాల'ల'కు జనవరి 12 వరకూ సెలవులు ప్రకటించామని విద్యాశాఖ మంత్రి అతిథి ఎక్స్ వేదికగా పోస్ట్ చేసారు. నర్సరీ నుంచి 5వ తరగతి విద్యార్థులకు చలి వాతావరణం కారణంగా రాబోయే ఐదు రోజులు ఢిల్లీలో స్కూల్స్ మూసివేస్తున్నట్టు అతిథి ప్రకటించారు. జనవరి 15న ప్రాథమిక తరగతుల విద్యార్థులు తిరిగి స్కూల్‌కు వచ్చే అవకాశం ఉందని ఢిల్లీ విద్యా ధాఖ డైరెక్టర్ జారీ చేశారు. స్కూల్స్ తమ విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాస్‌లు నిర్వహించవచ్చు


గడ్డకట్టిన దాల్ సరస్సు..

భూతల స్వర్గం జమ్మూకశ్మీర్ (జమ్మూ మరియు కాశ్మీర్) మంచు గుప్పిట్లో చిక్కుకుంది. దీనితో పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. కొన్ని ఏరియాల్లో అయితే మైనస్ ఉష్ణోగ్రతలు పతనమయ్యాయి. దాంతో అక్కడి సరస్సులు, కొలనుల్లోని నీరు గడ్డకట్టింది. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో పర్యాటక ప్రాంతమైన దాల్ సరస్సు (దాల్ సరస్సు)లో చలి తీవ్రతకు లోపలి భాగంలో నీరు గడ్డకడుతోంది. భవనాలు కనిష్ఠ స్థాయిలో నమోదవడంతో సందర్శకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

## నల్లగొండ మున్సిపాలిటీ హస్తగతం

నల్లగొండ,జనవరి8: నల్లగొండ మున్సిపాలిటీని హస్తం పార్టీ చేజిక్కించుకున్నది.మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానం నెగ్గింది. జిల్లా కలెక్టర్ సమక్షంలో నిర్వహించిన ఓటింగ్‌లో కాంగ్రెస్‌కు అనుకూలంగా 41 ఓట్లు, బీఆర్‌కు 5 ఓట్లు వచ్చాయి. ఒకరు తటస్థంగా ఉండగా, మిగిలిన సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. నల్లగొండ మున్సిపాలిటీలో మొత్తం 48 కౌన్సిలర్లు ఉన్నారు. వారిలో బీఆర్ఎస్ 20 మంది సభ్యులు ఉండగా, కాంగ్రెస్ 20, బీజేపీ 6, ఎంఐఎం ఒకటి, స్వతంత్రులు ఒకరు చొప్పున కౌన్సిలర్లు ఉన్నారు. అయితే శాసనసభ ఎన్నికలు సమయంలో బీఆర్ఎస్‌కు చెందిన 9 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల తరువాత మరో ఆరుగురితోపాటు స్వతంత్రులు కలిపి మొత్తం ఏడుగురు కాంగ్రెస్‌లో చేరారు. దాంతో మున్సిపాలిటిలో కాంగ్రెస్ బలం 34కు చేరింది. వీరంతా కలిసి చైర్మన్‌పై అవిశ్వాసం ప్రకటించారు. కాగా, అవిశ్వాసం తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో కాంగ్రెస్‌కు 41 ఓట్లు వచ్చాయి. ఎక్స్ అఫీషియో ఓటు వినియోగించకుండానే అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అయితే బీఆర్ఎస్ విప్ జారీచేసిన నేపథ్యంలో ఆ పార్టీ నుంచి గెలిచిన 15 మంది కౌన్సిలర్లకు పదవీ గండం ఏర్పడనుంది.


## రాజాసింగ్ నోటి దూల.. కేసు నమోదు



హైదరాబాద్,చూసి రమ్మంటే కాల్చి వచ్చే టైపు.. అన్న పేరు తెచ్చుకున్న బీజేపీ ఫైర్ బ్రాండ్ నాయకుడు, ఘోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ఎక్కడున్నా.. నోటికి పనిచెబుతూనే ఉన్నారు. ఒకానొక సమయంలో ఆయన ఏకంగా పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురి కావడం వెనుక కూడా ఈ నోటి దూలే కారణం. అయినా.. ఎక్కడా ఆయనలో మార్పు రాకపోగా.. వాడగావాడగా కత్తి పదును పేరిగినట్టు.. మరింతగా ఆయన మాటల మంటలు పెంచుతున్నారు.మహారాష్ట్రలో బీజేపీ పుంజుకునేందుకు ప్రయత్నాలు అమలవుతున్నాయి. ఈ క్రమంలో కొన్ని సునిశిత విషయాలపై భూమిని పెద్దలు ఆచి తూచి వ్యహరిస్తున్నారు. అయితే.. రాజాసింగ్ ఇప్పుడు అదే విషయాలపై నోరు జారి ఇటు పార్టీ పెద్దలు, అటు మహారాష్ట్ర సర్కారుకు కూడా ఆగ్రహం తెప్పించారు. తాజాగా రాజాసింగ్ మహారాష్ట్రలోని పారిశ్రామిక పట్టణం షోలాపూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు నిర్వహించిన జన్ ఆక్రోశ్ ర్యాలీలో ఉన్నారు. ర్యాలీ ప్రశాంతంగా సాగిపోతుండగా.. రాజాసింగ్‌కు ఎక్కడో చీమ కుట్టింది. అంతే.. నోటికి ప నిచెప్పారు. బీజేపీ సునిశితంగా రెండు కీలక విషయాలపై నోరు పారేసుకున్నారు. లవ్ జిహాదీలు, గో హంతకులపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. వీరిపై మహారాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే.. తామే రంగంలోకి దిగుతామంటున్నారు. అంతేకాదు.. లవ్ జీహాదీలు, గోహంతకుల కనుగుడ్లు పీకి ఆడుకుంటామని రెచ్చగొట్టేలా ప్రసంగాలు దంచి కొట్టారు. "లవ్ జిహాద్ పేరుతో మన అక్కచెల్లెళ్లు, కూతుళ్లపై అత్యాచారాలు జరగడం లేదా? వాళ్లను పిల్లల్ని కనే యంత్రాలుగా మార్చడం లేదా? లవ్ జిహాదీలు, గోహంతకులపై మహారాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. లేక పోతే ఇలాంటి వారికి మేమే గుణపాఠం చెబుతాం. జిహాదీల కనుగుడ్లు పీకి, వాటితో ఓ ఆటాడుకుంటాం" అని రాజాసింగ్. ఇది స్థానికంగా కలకలం రేపింది.మరో రెండు మాసాల్లో పార్లమెంటు ఎన్నికలు ఉన్న నేపథ్యంలో రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు కన్నెర్ర చేశారు. వెంటనే ఆయనపై మహారాష్ట్ర పోలీసులు కేసు నమోదు చేశారు. జిహాదీలు, మసీదుల కూల్చివేతపై బీజేపీ ఎమ్మెల్యే స్థానిక నాయకుడు రాణే కూడా ఇలానే తీవ్ర విమర్శలు చేశారు.

## ఉమ సంచలన ఆరోపణలు..

అమరావతి,టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు ఎన్టీఆర్ జిల్లా మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ లీగల్ నోటీసు ఇచ్చారు. దేవినేని ఉమ తనపై అసత్య, తప్పుడు ఆరోపణలు నోటీసులో ఉన్నట్లు తెలిసింది. ఇందులో ఒక్క నిజం కూడా లేదని చెప్పారు. ఉమ తాను చేసిన ఆరోపణలకు సంబంధించి తనకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రూ.10 కోట్లకు పరువునష్టం దావా వేస్తామని ప్రకటించారు. ఈ మేరకు వసంత కృష్ణప్రసాద్ కోసం ఆయన లాయర్లు దేవినేని ఉమాకు లీగల్ నోటీసు జారీ చేశారు. గత ఏడాది నవంబరు 22న మైలవరం టీడీపీ నిర్వహించిన మీడియా సమావేశంలో దేవినేని ఉమా వసంతప్రసాద్‌పై హత్య, ఆర్థిక నేరాలను మోపుతూ ఆరోపణలు చేశారు. దీనితో తన పరువుకు భంగం వాటిల్లిందని వసంత కృష్ణప్రసాద్ లీగల్ నోటీసులు ఇచ్చారు. దేవినేని ఉమా తనపై చేసిన 14 తప్పుడు ఆరోపణల్లో ఒక్కటి కూడా నిజం లేదని కృష్ణప్రసాద్ తరఫు న్యాయవాదుల బృందం లీగల్ నోటీసులో ప్రకటించారు. వీటికి బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రూ.10 కోట్లకు పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించింది. కాగా 2019 ఎన్నికల్లో మైలవరం నుంచి టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన దేవినేని ఉమాపై వైసీపీ పోటీ చేసిన వసంత కృష్ణప్రసాద్ గెలుపొందారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్.. ఆయనకే సీటు కేటాయించారని చెబుతున్నారు. స్థానచలనం కలిగిస్తే ఆయనకు ఎన్టీఆర్ జిల్లాలోనే జగ్గయ్యపేట కోసం కేటాయిస్తారని అంటున్నారు. లేదంటే మైలవరం నుంచే వైసీపీ నుంచి వసంత కృష్ణప్రసాద్ బరిలోకి దిగుతారని



చెబుతున్నారు. మరోవైపు టీడీపీ తరపున దేవినేని ఉమా పోటీ చేయడం ఖాయమంటున్నారు. గతంలో నాలుగు పర్యాయాలు నందిగామ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన దేవినేని ఉమ 2014లో మైలవరం నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచారు. నాడు చంద్రబాబు ప్రభుత్వంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో కీలకమైన ఎన్నికల ముంగిట, అధికార ప్రతిపక్ష నేతల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు, లీగల్ నోటీసులతో మైలవరం నియోజకవర్గంలో వేడి రాజుకుంది. వసంత కృష్ణప్రసాద్ లీగల్ నోటీసుల నేపథ్యంలో దేవినేని ఉమ ఎలా కనిపించిందనేది ఆసక్తికరంగా మారింది.

## సంపాదకీయం

మంగళవారం 09-01-2024

# పట్టువదలని విక్రమార్కుడిలా....రేవంత్ పరుగులు !


అన్నం ఉడికిందా లేదా అన్నదానికి ఒక్క మెతుకు పట్టుకుని చూస్తాం.. ఉడికిందో లేదో తెలిసిపోతుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నెలరోజులు పూర్తి చేసుకుంటోంది. నాయకుడంటే ఎలా ఉండాలో మెల్లగా అలవాటు చేస్తున్నారు. దర్పం, దాంబికం లేకుండా ముందుకు సాగుతున్నారు. ఇచ్చిన హామీలు ఎలా నెరవేర్చాలా అన్న తపనతో పనిచేస్తున్నారు. చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. సరిగ్గా డిసెంబర్7న ప్రభుత్వం కొలువుదీరింది. ఈ నెలరోజుల్లో చేసిన..చేస్తున్న..చేయబోతున్న పనులు.. వ్యవహరిస్తున్న తీరు..శ్రమిస్తున్న తీరు చూశాక, ప్రజల్లో ముఖ్యంగా తెలంగాణ ఏర్పాటు కోసం కొట్లాడిన వారిలో భరోసా కలిగింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను మెల్లగా నెరవేర్చే ప్రయత్నం చేస్తున్న తీరును అభినందించాల్సిందే. ఎక్కడా భేషజాలకు పోకుండా రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. ఢిల్లీ పర్యటనలో కావచ్చు...హైదరాబాద్లో నిర్వహించే కార్యక్రమాల్లో కావచ్చు..తనతోటి సహచర మంత్రులకు విలువను ఇస్తున్నారు. తానే సర్వం అనే దాంబికాలు ప్రకటించడం లేదు. తొలిసారి ఢిల్లీ వెళ్లినప్పుడు డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతుంటే సింపుల్గా వింటూ కూర్చున్నారు. తరవాత ఉత్తమ్ కుమార్ రెడ్డితోనూ ఢిల్లీ వెళ్లినప్పుడు ఇలాగే వ్యవహరించారు. కేంద్రమంత్రులను కలిశాక ఉత్తమ్ మాట్లాడు తుంటే సిఎంగా ఉండీ రేవంత్ రెడ్డి పక్కన కామ్గా ఉన్నారు. నిజానికి నాయకత్వం అంటే ఇలాగే ఉండాలి. పక్కన వారు చెప్పేది వినాలి. తరవాత ఏదైనా ఉంటే వారితో వారు మాట్లాడుకోవాలి. నడత లోనూ, నడకలోనూ, తోటివారితో ఉన్నప్పుడు సింపుల్గా ఉన్నంత మాత్రాన మన గౌరవానికి వచ్చే భంగం ఏదీ ఉండదు. అహంకారంతో కూడిన అధికారం ఎప్పుడూ ముప్పు తెచ్చి పెడుతుంది. కొటరీని ఏర్పాటు చేసుకుని వారి భజనలకు పొంగిపోతే క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలియదు. ఎంత హుందాగా, సింపుల్గా ఉంటే అది పదవికి, దానిని నిర్వహిస్తున్న వారికి గౌరవం ఇనుమడించేలా చేస్తుంది. ఇప్పుడు రేవంత్ కూడా అదే చేస్తున్నారు. అనేక అంశాల్లో చకచకా నిర్ణయాలు తీసుకుంటున్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాట మేరకు ఉద్యోగాల భర్తీపై తన చిత్తశుద్ధిని ప్రకటించారు. యూపిఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పనితీరుపై దృష్టి సారించారు. కమిషన్ను రాజకీయ చట్రం నుంచి విముక్తం చేసేందుకు సిద్ధం అయ్యారు. అలాగే 2లక్షల ఉద్యోగాల భర్తీని ఏడాదిలోగా పూర్తి చేస్తామని చెప్పారు. మెగా డిఎస్సీతో టీచర్ పోస్టుల భర్తీకి ఆదేశించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూసేసిన స్కూళ్లను పునరుద్దరించాలని ఆదేశించారు. జర్నలిస్టుల సమస్యలను వందరోజుల్లో పరిష్కరిస్తామన్నారు. ధరణిపైనా దృష్టి సారించారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై ఆరా తీస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే..అనేక సమస్యలపై బహుముఖ పోరు సాగుతోంది. గత ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగా తెలంగాణ అప్పులకుప్పగా మారింది. ఓ వైపు అప్పులను తీర్చుతూనే.. ఇచ్చిన హామీలను నెరవేర్చ గలగాలి. ఈ రెండు లక్ష్యాలతో రేవంత్ ప్రయాణం సాగుతోంది. ఆర్భాటాలకూ..భేషజాలకూ దూరంగా ఉంటూ..ప్రజల్లో కలిసిపోతూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ప్రజాభవన్ను ప్రజల దగ్గరకు చేర్చారు. సమస్యలు వినే ప్రభుత్వం వచ్చిందన్న భరోసా కల్పించారు. ప్రగతి భవన్కు ముందు ఉన్న ఇనుప కంచెలను పగలగొట్టించి, దాన్ని ప్రజాభవన్గా ప్రకటించారు. ప్రగతి భవన్ ప్రజలకు దూరంగా ఉందనే విషయాన్ని తన ఎన్నికల ప్రచార సభలలో పదేపదే చెబుతూ వచ్చినందున..దానిని ప్రజలకు చేరువ చేస్తామన్న హామీని నెరవేర్చుకున్నారు. ఇకపోతే అప్పులపై దృష్టి సారించారు. అసెంబ్లీ వేదికగా శ్వేతపత్రాల ద్వారా ఉన్న అప్పులను, ఆర్థిక పరిస్థితిని ప్రజల ముందుంచారు. మీరు సూచనలు సలహాలు ఇచ్చి, ముందుకు నడవడానికి సహకరించాలని విపక్షాన్ని కోరారు. అయితే అంత సులువుగా వారు ముందుకు రాలేదు. రారుకూడా. రాళ్లను పోగేసి విసరడానికి సిద్ధంగా ఉన్నవారు.. తమ తప్పులను అంగీకరించడానికి కూడా సిద్ధంగా లేరని చెప్పారు. అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తేవాలంటే కేంద్ర సహకారం తప్పనిసరి. అందుకనే రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. కేంద్రాన్ని కలసి పరిస్థితిని వివరించారు. రావాల్సిన నిధులను ఇవ్వాలని కోరారు. ఆదుకోవాలని అర్థించారు. ఢిల్లీలో ఉమ్మడి ఎపి భవన్ సమస్యను పరిష్కరించే చర్యలకు ఉపక్రమించారు. త్వరలోనే నవ్య తెలంగాణ భవన్ నిర్మాణం చేపడ తామని ప్రకటించారు. పాత అసెంబ్లీలో మండలి సమావేశాలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. అసెంబ్లీ ముందు ప్రజలకు, ట్రాఫిక్కు ఇబ్బందిగా మారిన కంచెలను తొలగించారు. ఇకపోతే అన్నింటికి మించి మెట్రోను విస్తరించే పథకంపై అధ్యయనం చేయడం. శంషాబాద్ విమానాశ్రయం వరకు పొడిగింపుతో పాటు, ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అవుటర్ రింగు రోడ్డు, రీజనల్ రింగు రోడ్ల మధ్య ఫార్మా సిటీని విడతల వారీగా జీరో కాలుష్యంతో క్లస్టర్లు గా ఏర్పాటు చేస్తామని అన్నారు. పదవులు, నామినేటెడ్ పోస్టుల భర్తీలో తనవాళ్లంటూ ఎవరూ ఉండరనీ, పార్టీ కోసం కష్టపడ్డవారిని గుర్తించి పదవులు ఇవ్వడం జరుగుతుందని చెప్పేశారు. దీనిద్వారా పదవుల భర్తీలో అర్హులకే అవకాశం అని చెప్పారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల జీతాలు, పెన్షన్లు సకాలంలో ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. దీనిని సమీక్షించిన సిఎం రేవంత్ ముందుగా జీతాలు సకాలంలో పడేలా చేయాలనుకున్నారు. సకాలంలో జీతాలు అందక ప్రభుత్వోద్యోగులు,పెన్షనర్లు ఇబ్బంది పడకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలోనే జీతాల చెల్లింపును గాడిన పెట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి. జనవరి నెల ఒకటిన ఇవ్వవలసిన జీతాల చెల్లింపును నాలుగో తేదీనాటికి ముగించడం గమనార్హం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఒకటో తేదీనే జీతాలను చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఈమేరకు కాస్త అటూ ఇటూగా మొదటి నెలలోనే ప్రభుత్వం తాను ఇచ్చిన హామీని నెరవేర్చే ప్రయత్నం చేసింది. ఇలా చెప్పుకుంటూ పోతే నెలరోజుల్లో ఎన్నో పనులు జరిగాయి. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు యంత్రాంగం సిద్ధం అవుతోంది. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిశీలనా జరుగుతుంది. రాజకీయమంటే ప్రజలకు సేవచేయడం అన్న సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న రేవంత రెడ్డి అనతి కాలంలోనే ప్రజల్లో పేరు తెచ్చుకుని సమర్థ ముఖ్యమంత్రిగా సుస్థిర స్థానం సంపాదిస్తారనడంలో సందేహం లేదు. నెలబాలుడు దినదిన పరవర్ధమానంగా ప్రజాభిమానిగా ఎదగాలని కోరుకుందాం.

# దారి తప్పుతున్న ప్రజాస్వామ్యం!



న్యూఢిల్లీ,ఎన్ని ఒడుదొడుకులు ఎదురైనప్పటికీ భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం గత 75 ఏళ్లుగా వికసిస్తూ వస్తున్నది. శాంతియుతంగా అధికార మార్పిడి జరగడం, కీలకమైన జాతీయ అంశాలపై అధికార, ప్రతిపక్ష పార్టీలు ఉమ్మడి స్వరంతో స్పందిస్తూ వుండడం మన ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం కావిస్తున్నది. అంతర్జాతీయంగా భారత్ను ఒక బలమైన సైనిక శక్తిగా గుర్తింపు తెచ్చిన, బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు స్ఫూర్తి కలిగించిన 1971 నాటి యుద్ధం సమయంలో అధికార– ప్రతిపక్షాలు ఉమ్మడిగా వ్యవహరించిన తీరు చరిత్రాత్మకం. పార్లమెంట్పై ఉగ్రదాడి జరిగినప్పుడు, కార్గిల్ యుద్ధం సమయంలో సహితం అటువంటి ఉమ్మడి కార్యాచరణను చూసాము. గత ఏడాది సరికొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభిస్తూ అత్యాధునిక వసతులతో, అత్యుత్తమ భద్రతా వ్యవస్థతో ఈ భవనం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అయితే కొద్ది నెలలకే ఆగంతకులు లోక్సభలో ప్రవేశించి, కలకలం రేపడం పార్లమెంట్ భద్రత పట్ల ప్రశ్నలు లేవనెత్తింది. నలుగురు వ్యక్తులు పార్లమెంటులోకి ప్రవేశించి, లోక్సభ లోపల, వెలుపల రంగురంగుల పొగ డబ్బాలను కాల్చడంతో ఆందోళన కలిగిస్తున్న భద్రతా ఉల్లంఘనపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నుండి ప్రకటన కోసం ప్రతిపక్షాల డిమాండ్ చేయడమే పార్లమెంట్లో ఎన్నడూ ఎరుగనంతగా ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్కు దారి తీసింది. ఈ దిగ్భ్రాంతికరమైన సంఘటనపై పార్లమెంటుకు తిరిగి నివేదించడానికి ప్రభుత్వం పాయింట్ బ్లాంక్గా నిరాకరించగా, ప్రధాని మోడీ, హెూం మంత్రి అమిత్ షా ఇద్దరూ వరుసగా ఒక టివి ఛానెల్, ఒక ప్రముఖ వార్తా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు, బిజెపి వేదికలపై ఈ విషయమై ప్రతిపక్షాలపై ఘాటైన విమర్శలు కూడా గుప్పించారు. కొత్త పార్లమెంట్ భవనం నిర్మాణం మన ఎంపిలను వారు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజల నుండి వేరు చేయడానికి మరింతగా అనువుగా రూపొందించారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం స్వరూపం గురించి ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా వున్న అవగాహనకు భిన్నంగా నేడు పార్లమెంట్లో వ్యవహారాలు జరుగుతున్నట్లు ఆందోళన కలిగిస్తున్నది. భారత ప్రజాస్వామ్యానికి మన రాజ్యాంగ నిర్మాతలు బలమైన పునాదులు వేశారు. వారి ఆలోచనల ప్రకారం అధికార పక్షంను జవాబుదారీ కావించడమే పార్లమెంట్ ప్రధాన కర్తవ్యం. పార్లమెంట్లో ప్రతిపక్షాలకు మొదటగా కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మౌలిక సూత్రం. ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం అనూహ్యమైనది మాత్రమే కాదు, అది పూర్తిగా ప్రమాదకరం. దివంగత అమెరికా అధ్యక్షుడు హ్యారీ ట్రూమాన్ అంతర్గత భద్రతా విషయాలపై అమెరికా కాంగ్రెస్లో ప్రసంగిస్తూ ప్రముఖంగా హెచ్చరించినట్లుగా, 'ఒకసారి ప్రతిపక్షాల గొంతును నిశ్శబ్దం చేసే సూత్రానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటే, అది పౌరులందరికీ భయాందోళనలకు మూలంగా మారే వరకు, ప్రతి ఒక్కరూ భయంతో జీవించే దేశాన్ని సృష్టించే వరకు పెరుగుతున్న అణచివేత చర్యల మార్గం ఏర్పరుస్తుంది'.ప్రపంచంలోనే ప్రజాస్వామ్యానికి మాతృకగా చెప్పుకుంటున్న భారత్ నేడు ఆ దిశకు మారుతుందా? అనే భయాందోళనలు ఇప్పుడు కలుగుతున్నాయి. గత శీతాకాల సమావేశాల్లో అనూహ్యంగా 146 మంది ఎంపిలను సస్పెండ్ చేయడంతో ప్రతిపక్షమే లేకుండా పార్లమెంటులో చర్చలు జరగడం, ఏకంగా 17 బిల్లులు మెరుపు వేగంతో ఆమోదం పొందడం ఒక విధంగా విస్మయం కలిగిస్తోంది. వారిలో 78 మందిని ఒకే రోజు సస్పెండ్ చేశారు. బిజెడి, వైఎస్ఆర్సిపి, బిఆర్ఎస్ వంటి 'స్నేహపూర్వక' బిజెపియేతర పార్టీల ఎంపిలు మినహా వాస్తవంగా మొత్తం ప్రతిపక్షం లేకుండా ఎన్నో కీలక బిల్లును ఆమోదం పొందాయి. ఆ విధంగా ఆమోదం పొందిన బిల్లులతో కీలకమైన వలస పాలనకు సంబంధించిన సివిల్, క్రిమినల్ కోడ్లకు కీలకమైన సవరణలు వున్నాయి. అదే విధంగా ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన బిల్లు కూడా ఉంది. ఇటువంటి బిల్లులు సమగ్రమైన చర్చలే లేకుండా హడావుడిగా ఆమోదింప చేసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. మరో రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రతిపక్ష ఎంపిలపై పెద్ద ఎత్తున సస్పెన్షన్ వేటు వేయడం రాజకీయ ఎత్తుగడలో భాగమే అనే వాదన వినిపిస్తున్నది. ప్రజాస్వామ్యపు అత్యున్నత వేదికపై తమ గొంతును నిశ్శబ్దం చేయడం ద్వారా ఇప్పటికే మూడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో నిరాశకు గురైన ప్రత్యర్థిని మరింత నిరుత్సాహ పరచడం దీని లక్ష్యంగా భావించాల్సి వుంటుంది. బిల్లులను అంతరాయం లేకుండా వేగంగా ఆమోదింప చేసుకోవడాన్ని పార్లమెంటరీ పని తీరుకు కొలమానంగా భావిస్తున్నారు. 87%, 95%, 135% వంటి ఉత్పాదకత స్థాయిలను ప్రకటించడం ద్వారా గర్వంగా తాము పార్లమెంట్ సమావేశాలను ఏ విధంగా నిర్వహిస్తున్నామో అంటూ సంబరపడిపోతున్నారు. కీలకమైన అంశాలపై లోతైన చర్చలు జరిపి, అధికార, ప్రతిపక్షాల మధ్య ఏకాభిప్రాయం నిర్మించే ప్రయత్నాలకు వేదికగా పార్లమెంట్ వుండాలనే మౌలిక ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తున్నాము. ఒకటి, రెండు గంటల వ్యవధిలో కీలకమైన బిల్లులు ప్రతిపక్షాల ప్రమేయం లేకుండా ఆమోదింప చేసుకుంటూ ఘనం గా చాటుకొనే దుస్థితికి చేరుకొంటున్నాము. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి, ఎన్నుకోబడిన నిరంకుశత్వానికి మధ్య ఉన్న తేడా ను విస్మరిస్తున్నాము. సభ జరుగుతున్నప్పటికీ పార్లమెంటులో భద్రత ఉల్లంఘనపై మాట్లాడేందుకు హెూం మంత్రి నిరాకరించడం కానీ, మీడియా ముందో, పార్టీ సమావేశాలలోనే ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పిస్తూ ఆ అంశంపై మాట్లాడడం గమనిస్తే జవాబుదారీ సూత్రాన్ని నిరాకరించడమే అవుతుంది. ప్రతిపక్షాల క్రమశిక్షణా రాహిత్యం పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి మంచిది కాదనే బిజెపి తరచూ విమర్శలు గుప్పిస్తున్నది. గత కొంత కాలంగా ప్రతిపక్షాలు లేవనెత్తిన కీలక అంశాలపై చర్చలకు నిరాకరించడం, ఆ అంశాలు ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నారనే సాకుతో సమావేశాలను వాయిదా వేస్తుండటం, చివరి రెండు, మూడు రోజుల్లో ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేసి తమకు కావాలనుకున్న బిల్లులను సరైన చర్చలేకుండా ఆమోదింప చేసుకోవడం ఒక రివాజుగా మారుతున్నది. మణిపూర్లో హింస కావచ్చు, అదానీ కంపెనీలపై చెలరేగిన ఆరోపణలు కావచ్చు, సరిహద్దుల్లో చైనా దురాక్రమణలు కావచ్చు, మరే జాతీయ ప్రాధాన్యత గల అంశాన్ని ప్రతిపక్షాలు లేవనెత్తినా గుడ్డిగా చర్చకు, కనీసం ప్రభుత్వ పక్షాన ఓ ప్రకటన చేసేందుకు నిరాకరిస్తున్నారు. అందుకు సజావైన అభ్యంతరాలు వుంటే ప్రభుత్వమే ప్రతిపక్ష నాయకులను చర్చలకు పిలిచి, వారిని ఒప్పించే ప్రయత్నం చేయాలి. అటువంటి ప్రయత్నం జరగానే జరగడం లేదు. యుపిఎ ప్రభుత్వ కాలం వరకు ప్రభుత్వం కీలకమైన ఎటువంటి అంశాన్ని పార్లమెంట్లో ప్రస్తావింపదలచినా, ముఖ్యమైన బిల్లును ప్రవేశపెట్టదలచినా ముందుగా కీలక ప్రతిపక్ష నాయకులను మంత్రుల ద్వారా, అధికార పక్ష నేతల ద్వారా లేదా ఉన్నతాధికారుల ద్వారా సంప్రదించి, వారికి ఆయా అంశాల ప్రాధాన్యతను వివరించడం మన పార్లమెంటరీ సంప్రదాయంగా కొనసాగుతూ వచ్చింది. కానీ నేడు దశాబ్దాల కాలంగా అనుసరిస్తున్న ఇటువంటి పార్లమెంటరీ సంప్రదాయాలకు తిలోదకాలిస్తున్నారు. మరోవంక, ప్రతిపక్షాలు సహితం స్ఫూర్తిదాయకమైన ప్రత్యామ్నాయాన్ని రూపొందించడంలో వైఫల్యం చెందడం కూడా మన పార్లమెంటరీ ప్రమాణాలు దిగజారేందుకు దోహదపడుతుంది. పార్లమెంట్ సమావేశాల పట్ల వారు సహితం సీరియస్గా లేరని వారి ధోరణి వెల్లడి చేస్తుంది. పార్లమెంట్ మెట్లపై టిఎంసి సభ్యుడు కళ్యాణ్ బెనర్జీ రాజ్యసభ చైర్మన్ను అనుకరిస్తూ పేరడీ చేయడం, ఆ దృశ్యాన్ని రాహుల్ గాంధీ తన మొబైల్ ఫోన్ కెమెరాతో చిత్రీకరించడం వారి నైతిక ఔన్నత్యంను ప్రశ్నార్థకం కావిస్తుంది. నరేంద్ర మోడీకి దీటుగా ప్రజాకర్షణ గల నేతను ప్రతిపక్షాలు ప్రజల ముందుంచలేకపోవచ్చు. కనీసం ఉమ్మడిగా పోటీ చేసేందుకు సీట్ల సర్దుబాటు విషయంలో సహితం వాస్తవికంగా, ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో వ్యవహరింపలేక చతికలపడుతున్నట్లు ఇటీవల జరిగిన ఐదు అసెంబ్లీల ఎన్నికలు స్పష్టం చేశాయి. దివంగత కాంగ్రెస్ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ పదవీ కాలం ముగిసే సమయానికి మార్చి 1989లో చివరి సారిగా ఇటువంటి నాటకీయ పరిణామం పార్లమెంట్లో జరగడం గమనార్హం. ప్రధాని నరేంద్ర మోడీ కన్నా (353) ఎక్కుగా (404) ఎంపిల మద్దతుతో ఆనాడు రాజీవ్ గాంధీకి లోక్సభలో బలం ఉంది. విశేషమేమిటంటే ఆనాడు కూడా రాజీవ్ గాంధీ పదవీ కాలం చివరి రెండో పార్లమెంట్ సెషన్లో,ఆ సంవత్సరం లోక్సభ ఎన్నికలకు ముందు జరిగిన చివరి సెషన్లో, మొత్తం ప్రతిపక్షం పార్లమెంటుకు రాజీనామా చేసింది. ఆ తర్వాత 1989 చలికాలంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. చరిత్ర పునరావృతం కాకపోవచ్చు. కానీ గత పక్షం రోజుల్లో జరిగిన సంఘటనలు కలవరపెట్టే గతాన్ని గుర్తు చేస్తున్నాయి. భారీ మెజారిటీ వున్న ప్రభుత్వాలు తరచుగా బలహీనంగా అనే ప్రతిపక్షాల పట్ల చులకనగా వ్యవహరిస్తే ప్రమాదకర పరిణామాలను ఎదుర్కోవలసి రావచ్చని గమనించాలి.

# గ్రామస్థాయి ప్రణాళికలతో సాగాలి !




న్యూఢిల్లీ,మన విధానాలు మారాలి. ప్రణాళికలు మారాలి. ప్రజలు ఎప్పుడూ దరఖాస్తులతో ప్రభుత్వం దగ్గరకు రాకుండా నిరంతరాయంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్.. అన్న నినాదాలు తప్ప గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బాగుచేసే కార్యక్రమాలు అమలు కావడం లేదు. నేలవిడిచి సాము చేసే పథకాలతో దేశం ఆర్థికంగా కుంగిపోతోంది. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకుని.. సమీక్షించే తీరిక పాలకులకు ఉండడం లేదు. దేశం బలపడాలంటే గ్రామాలు బలపడాలి. గ్రామాలు ఆర్థికంగా వృద్ధి చెందాలి. వ్యవసాయం బలపడాలి. అన్నదాతలు ఆర్థికంగా బలపడితేనే అనుబంధ రంగాలు పెరుగుతాయి. అయితే వ్యవసాయికంగా మనం పంటల ఉత్పత్తిలో చూపిస్తున్న శ్రద్ధ వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అన్ని విధాలుగా మనమంతా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ ఒక్క సూత్రాన్ని పాటిస్తే పంట ఉత్పత్తులతో పాటు..నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడమే గాకుండా...గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడగలం. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా సర్పంచ్ను బాధ్యులను చేసేలా కార్యక్రమాల అమలు జరగడం లేదు. గ్రామాల్లో సర్పంచ్లు పటిష్టంగా పనిచేయడం తో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. సర్పంచ్ లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించిన ఫలితం అందిస్తుంది. గ్రామాలకు నేరుగా నిధులు విడుదల చేస్తున్నా అవి వారికి చేరడం లేదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు మొదలు ఇతరత్రా కార్యక్రామలు బలంగా ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగత మైన శ్రద్దకు సంబంధించి నదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. ఇప్పటికీ ఆరుబయట మల విసర్జన అన్నది అలవాటుగా కొనసాగుతోంది. నిత్యం టీవీల్లో పేపర్లలో ప్రకటనల ద్వారా ప్రజల్లో చైతన్యానికి కృషి చేస్తున్నా వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదు. కరోనా లాంటి వైరస్లు విజృంభించి అనారోగ్యాల బారిన పడుతున్నా..ఇందుకు అపరిశుభ్రతే కారణమని ప్రజలు గ్రహించడం లేదు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. ముగురు నీరు ఎక్కడపడితే అక్కడ వచ్చి చేరుతోంది. నిజానికి కార్యక్రమాల్లో ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. ఆరుబయట మలవిసర్జన కారణంగా మనదేశంలో అనారోగ్యకర వాతావారణం ఎక్కువే. అలాగే వ్యాధుల సంక్రమణ, అంటువ్యాధుల వ్యాప్తి కూడా ఎక్కువే. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా గ్రామాల్లో జోరుగా దీనిపై శ్రద్ధ పెడుతున్నా లక్ష్యాన్ని మాత్రం సాధించడం లేదు. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తా చెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వ మే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు.

# బిఆర్ఎస్లో తొందరపాటు

హైదరాబాద్, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిప్పటి నుంచి రెండు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టారు. ఎన్నికల ప్రచారంలో చెప్పిన హామీల ప్రకారం మరిన్ని పథకాలను అమలు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కొన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంపై కాంగ్రెస్ అశ్రద్ధ వహిస్తోందంటూ బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. అందుకుగాను రేవంత్ సర్కార్పై యుద్ధం ప్రకటించింది బీఆర్ఎస్. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. మరి, ఈ నిరసనలు ఎందుకో? దేనికోసమో ఇప్పుడు తెలుసుకుందాం. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై ఆందోళనలకు సిద్ధమవుతోంది బీఆర్ఎస్. సిద్ధమవడమే కాదు.. ఆల్రెడీ నిరసనలకు పిలుపునిచ్చేసింది ప్రతిపక్షం. గృహలక్ష్మి, దళితబంధు, గొర్రెల పంపిణీ వంటి సంక్షేమ పథకాలను కొనసాగించాల్సిందే అంటోన్న బీఆర్ఎస్.. వాటిని రద్దుచేస్తే ఊరుకునేది లేదంటూ వార్నింగ్ ఇస్తోంది. ప్రజలకు లబ్ది చేకూర్చే సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేయడమంటే బలహీనవర్గాలకు తీరని ద్రోహం చేయడమేనని మండిపడుతోంది. పార్టీ నేతలు, శ్రేణులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన కేటీఆర్, హరీష్.. ఆయా పథకాలను రద్దుచేస్తే పెద్దఎత్తున నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలకు లబ్ది చేకూర్చే పథకాలను రద్దుచేస్తే చూస్తూ ఊరుకోబోమంటూ అల్టిమేటం ఇచ్చారు కేటీఆర్. ప్రజాసంక్షేమం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, దళితబంధు లాంటి పథకాలను కొనసాగించాల్సిందేనని డిమాండ్ చేశారు. ఒకవేళ ఈ పథకాలను రద్దుచేస్తే మాత్రం పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. పట్టణాల అభివృద్ధికి గత ప్రభుత్వం కేటాయించిన నిధులను కూడా నిలిపివేస్తున్నారని మండిపడ్డారు. ఇలాగైతే ఆర్అండ్బీ, పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధి నిలిచిపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు కేటీఆర్. వీటన్నింటిపై ఎక్కడికక్కడ నిరసనలు తెలపాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్చార్జ్లు, ముఖ్య నేతలకు సూచించారు. ప్రజాసంక్షేమం కోసం లబ్దిదారుల తరపున ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు.

# ఎంపీలు రాకపోతే....!?

హైదరాబాద్, తెలంగాణాలో పదేళ్ల అధికారం బీఆర్ఎస్ కి జారిపోయి నెల రోజులు పై దాటింది. కేసీఆర్ ని మాజీ సీఎం అని పిలవడానికి మీడియా కూడా అలవాటు పడిపోతోంది. ఎక్కడి కేసీఆర్ ఏమ ఉధృతి. ఏమ ఉద్యమ నేత దూకుడు అన్నట్లుగా ఆయన ప్రాభవం ఉండేది. మధ్యాహ్న మార్తాండుడి మాదిరిగా కేసీఆర్ టీడీపీ నుంచి బయటకువచ్చాక రెండున్నర దశాబ్దాల కాలంలో వెలిగిపోయారు. రాష్ట్రంలోని పార్టీలను ఉమ్మడి ఏపీలోని పార్టీలను విశేషంగా ప్రభావితం చేసి తాను లేని తెలంగాణా రాజకీయం లేదనిపించింది. 2014, 2018లో అద్భుత విజయాలు అందుకున్న కేసీఆర్ 2023లో హ్యాట్రిక్ విక్టరీ సాధించి సౌత్ ఇండియాలోనే రికార్డు సాధించిన తొలి సీఎం గా చరిత్రలో నిలవాలని ఎంతో ఆశించారు. కానీ జరిగింది వేరుగా ఉంది. కేసీఆర్ రాజకీయ జీవిత చరమాంకంలో అనూహ్యమైన పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఓటమి పాలు అయింది. కేంద్రంతో కొట్లాడి సాధించామని చెప్పుకునే తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ జెండా హవా తగ్గిపోతున్న ఛాయలు కనిపిస్తున్నాయి. గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్ తన రాజకీయాన్ని మార్చుకున్న యువకుడు అయిన రేవంత్ రెడ్డికి సీఎం పదవి కట్టబెట్టడం, తెలంగాణాలో తొలి నెల రోజుల కాంగ్రెస్ పాలన జనాల అభీష్టానికి అనుకూలంగా ఉండడంతో మంచి మార్కులే పడ్డాయి. ఇక కాంగ్రెస్ కల్చర్ అని అంతా నెగిటివ్ గా చెప్పుకునే వర్గ పోరు కూడా ఏమీ లేదు. సీనియర్లు కూడా మంత్రులుగా ఉన్నా ఎమ్మెల్యేలుగా ఉన్నా నేతలుగా ఉన్నా తమ పని తాము చేసుకుంటున్నారు. ఒక విధంగా చెప్పాలి అంటే కూల్ గా కాంగ్రెస్ ఏలుబడి సాగుతోంది. దాంతో తొందరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ హవా కొనసాగే అవకాశాలు నూటికి రెండు వందల శాతం ఉండవచ్చు అని అంటున్నారు. సర్వేలు సైతం ఇదే పరిశీలన బల్లగుద్ది మరీ చెబుతున్నారు. మొత్తం పదిహేడు ఎంపీ సీట్లలో కాంగ్రెస్ కి పది సీట్లు వస్తాయని ఒక అంచనా ఉంది. అదే నిజం అయితే ఇప్పట్లో కాంగ్రెస్ ని కొట్టే వారే లేరు అన్నది కూడా వాస్తవం. మరో వైపు చూస్తే ఆరు నూరు అయినా బీఆర్ఎస్ ఈసారి అధికారంలోకి రావడం ఖాయమని భావించిన ఆ పార్టీ పెద్దలకు అసెంబ్లీ ఎన్నికలు దిమ్మ దిరిగే ఫలితాలు ఇచ్చారు. 2023 పోతూ పోతూ గులాబీ తోటలో విషాద గీతాన్ని వినిపించింది. అయితే మెల్ల అన్నట్లుగా లోక్ సభ ఎన్నికలు కూడా దగ్గరలో ఉండటం బీఆర్ఎస్ పార్టీకి కాసింత ఊరట. అయితే మరో వైపు చూస్తే అదే అసలైన అగ్ని పరీక్ష. ఇంకా కాంగ్రెస్ పార్టీ హనీమూన్ కూడా ముగియకుండా ఆ వేడిలో వచ్చే ఎంపీ ఎన్నికలు కచ్చితంగా హస్తం పార్టీకి ఫేవర్ గానే ఉంటాయని అంటున్నారు. అది బీఆర్ఎస్ కి మింగుడు పడని వ్యవహారమే. కనీసం ఒక ఏడాది కాలం ఆగి ఎంపీ ఎన్నికలు వస్తే కనుక బీఆర్ఎస్ కి ఎంతో కొంత పుంజుకునే పరిస్థితి కనిపిస్తుంది. ఏది ఏమైనా లోక్ సభ ఎన్నికలు దేశమంతా షెడ్యూల్ ప్రకారం జరుగుతున్న వేళ ఫేస్ చేయాల్సిందే. ఇక తొలి విడతలోనే ఏపీ తెలంగాణకు ఎన్నికలు అంటున్నారు. దాంతో మార్చి ఏప్రిల్ నెలలో వచ్చే ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధం అయినట్లుగా ఉందా అంటే కేటీయార్ తన భుజ స్కందాల మీదనే ఈసారి గెలుపు బాధ్యతలు వేసుకున్నారు. కేసీఆర్ బాత్ రూంలో జారిపడి తుంటి ఎముక గాయంతో ఆరు నుంచి ఎనిమిది వారాల పాటు విశ్రాంతి తీసుకోవడం జరుగుతోంది. దాంతో ఆయన ఎంపీ ఎన్నికల వేళకు అంతగా రెడీగా ఉండరని అంటున్నారు. మరో వైపు చూస్తే కేసీఆర్ ని ఇప్పట్లో జనంలోకి తెచ్చే ప్లాన్ కూడా బీఆర్ఎస్ కి లేదని అంటున్నారు. దాంతో కేసీఆర్ తోనే ఎంపీ ఎన్నికలను మొత్తం నడిపించాలని చూస్తోందని అంటున్నారు. అందుకే సమీక్షలలో కేటీయార్ కనిపిస్తున్నారు. ఆయన బొమ్మతోనే ఎంపీ ఎన్నికలకు గులాబీ పార్టీ పోతోంది. అయితే కేసీఆర్ ఊరూ వాడా తిరిగి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేస్తేనే పార్టీ ప్రతిపక్షంలోకి వచ్చింది. దానికి మరో కారణం కుటుంబ పాలన అన్న ఘాటు అయిన విమర్శ. ఇపుడు అదే పార్టీ నుంచి వారసుడిగా కేటీఆర్ జనంలోకి వెళ్తే ఆయన బొమ్మకు ఓట్లు పడతాయా అన్న చర్చ కూడా ఉంది. బీఆర్ఎస్ మీద వ్యతిరేకత దీని వల్ల ఇంకా అలాగే ఉంటుందా లేక పెరుగుతుందా లేక తగ్గుతుందా అన్న ప్రశ్నలు కూడా వస్తున్నాయి. ఏది ఏమైనా కేటీఆర్ ఇపుడు తన చేతిలోకి చక్రం తీసుకున్నారు. మరి ఆయన స్టామినాకు కూడా ఇది పరీక్ష. డబుల్ డిజిట్ నంబర్ ని సాధిస్తామని పార్టీ మీటింగులలో తప్పకుండా ఆయన చెబుతున్నారు. అయితే అది సాధ్యమేనా అన్నది ఒక సందేహం. అదే టైం లో బీఆర్ఎస్ కి ఎంపీ సీట్లు పెద్దగా రాకపోతే ఆ పార్టీ పరిస్థితి ఏంటి అన్నది చాలా పెద్ద ప్రశ్నగా ఉంది. జవాబు తెలియాలి అంటే మరి కొద్ది నెలలు వేచి చూడాల్సిందే.

## ఎస్మాకు భయపడేది లేదు

విజయవాడ,అంగన్వాడీల సమ్మెపై ఏపీ ప్రభుత్వం ఎస్మా ప్రయోగిస్తూ జీవో జారీ చేసింది. ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడాన్ని అంగన్వాడీలు తీవ్రంగా ఖండించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు మాట్లాడుతూ.. 26 రోజులుగా సమ్మె చేస్తున్నామని.. ప్రభుత్వానికి తాము గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మాకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తాము వేతనాలు, హక్కుల కోసం పోరాడుతున్నామన్నారు. అంగన్వాడీలకు అత్యవసర సర్వీసులు వర్తించవన్నారు. పౌష్టికాహారం గర్భిణీలకు ఎంత అవసరమో అంగన్వాడీలకు అంతే అవసరమన్నారు.

# ఉత్తరం మాధుర్యం..అమోఘం !

విజయవాడ,ఉత్తరాల్లో ఉండే మజాయే వేరు. స్మార్ట్ ఫోన్లు వచ్చాక దాని మాధుర్యం పోయింది. వాట్సాప్‌లలో కూడా ఇలాంటి మాధుర్యం లేదు. కోడ్ భాషలో మాట్లాడుకోవడాలు, కేవలం ఫార్వార్డ్‌లకుమాత్రమే మనం పరిమితం అయ్యాం. వాట్సాప్ మెజేజుల్లో కొత్తదనం లేకుండ ఆపోయింది. గతంలో ఎంతో అందంగా, ఉత్తరాలు రాస్తే పదికాలాల పాటుచదువుకునే వారం . పెద్దలకు 'మహారాజశ్రీ' అనే పదం వాడేవారు. పిన్నలకు 'ప్రియమైన' లేక 'చిరంజీవి' పదాలు వాడే వారు.స్త్రీలకు పెద్దవాళ్ళైతే ' లక్ష్మి సమానురాలగు' పదాలు వాడేవారు. మరీ పెద్దవారలకైతే 'గంగాభాగీరథీ సమానురాలగు' అనే పదాలు వాడేవారు.ఆ రోజుల్లో పోస్టుకార్డులు ఎక్కువగా వాడేవారు. ఉత్తరం ముక్క శరీర భాగంలో ఆరోగ్య సమాచారాలు, కష్టసుఖాలు, కుటుంబ సమస్యలు, బాంధవ్యాలకు అనుగుణంగా సంభోదించుకొంటూ, పెద్దలకు నమస్కారాలు, పిన్నలకు దీవెనలతో ముగిస్తుండేవారు. ఆనాటి ఉత్తరాల్లో ప్రేమ, పెద్దరికం, చక్కని బాంధవ్యాలు కనిపించేవి. వివాహాలు, అమ్మాయిల వోణీ ధారణ లాంటి శుభ సమాచారాలుంటే ఉత్తరానికి నలుమూలల పసుపు రాసి పంపిస్తుండేవారు. చావులాంటి అశుభ వార్తలుంటే సిరా ఉత్తరానికి నలుమూలల రాసి పంపిస్తుండేవారు. అలాంటి ఉత్తరాలు వస్తే చదివి బయటే చించి పడేస్తుండేవారు. మామూలు ఉత్తరాలను ఒక తీగెకు గుచ్చి పదిలంగా ఉంచుతుండేవారు.నేడు ఉత్తరాల సాంప్రదాయం పోయింది. కార్డులను అస్సలువాడడంలేదు. భాషలో సంస్కారహీనత, పెద్దలంటే నిర్లక్షత, గౌరవం కానరావడం లేదు. వాట్సాప్ ద్వారా అర్ధం కాని లఘు సందేశాలు పంపించి చేతులు దులిపేసుకుంటారు. సాంకేతికంగా వచ్చిన మార్పుల కారణంగా ఉత్తరం ప్రాముఖ్యం పూర్తిగా తగ్గిపోయిందనే చెప్పాలి.

# గతంలో చేపట్టిన పథకాలు కొనసాగించాలి

నిజామాబాద్,ఎన్నికల హామీలో లేని అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సమైక్య రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అందుకే వ్యవసాయానికి కెసిఆ పెద్దపీట వేశారని అన్నాఉ. రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. దీనిని కొనసాగించి మరింత పక్కాగా ముందుకు తీసుకుని వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని నిరూపించేలా 24గంటల ఉచిత విద్యుత్‌ను ఇకముందు కూడా అందించాలని అన్నారు. రైతులను కదిలిస్తే కెసిఆర్ ప్రభుత్వ చిత్తశుద్ది తెలిసి వస్తుందని అన్నారు. 24 గంటల కరెంట్, రైతుబంధు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వలేకపోతు న్నారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించి, ఆదుకున్న ఘనత నాటి సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతుల కళ్లలో వెలుగులు చూడాలన్న లక్ష్యంతో కేసీఆర్ పనిచేశారని అన్నారు. తెలంగాణ ఏర్పడితే కరంటు కష్టాలు తప్పవన్న ఆంధ్ర పాలకుల విమర్శలకు దీటుగా 24గంటల ఉచిత కరంటు ఇచ్చామన్నారు. రైతాంగానికి కరంటు సమస్య తలెత్తకుండా సబ్‌స్టేషన్లు పటిష్టం చేశామని వెల్లడించారు. మరిన్ని నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు కూడా ప్రాతిపాదనలు పంపినట్లు చెప్పారు. పారిశ్రామిక, విద్య, వైద్యం వంటి అన్నిరంగాల అభివృద్ధికి ప్రణాళికలతో ముందుకు వెళ్లామని వేముల అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, తాము అమలు చేసిన రైతు సంఓఏమ విధానాలు కొనసాగించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధిపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రైతుబంధు,రైతుబీమా, నిరంతర విద్యుత్ పథకాలతో తెలంగాణలో రైతులకు తిరుగులేకుండా పోయిందని అన్నారు. రైతు సంక్షేమానికి కేసీఆర్ అధిక నిధులు వెచ్చించారని అన్నారు. గతంలో ఇలా కార్యక్రమాలు జరిగిన దాఖలాలు లేవన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించింది నిజం కాదా అని తెలిపారు. సబ్బండ కులాల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేశారని వేముల అన్నారు. గొల్ల కుర్మలు ఆర్ధికంగా ఎదుగాలన్న సంకల్పంతో సబ్సిడీపై గొర్రెలు, ఏడాది పాటు ఉచిత దాణాను అందిస్తూ వచ్చామని అన్నారు. గీత కార్మికులు, మత్స్య కార్మికులు, చేనేత కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పించామన్నారు. ఈ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రబుత్వం కూడా కొనసాగించాలని అన్నారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో మాత్రమే రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాని ఎమ్మెల్యే అన్నారు. రైతుబంధు అన్నది కేవలం తెలంగాణలో మాత్రమే అందుతున్న కార్యక్రమని అన్నారు. దాదాపు 50వేల కోట్లు అందచేస్తున్న ఘనత కెసిఆర్‌దని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, వ్యవసాయ పెట్టుబడి కొరకు ఎకరాకు రూ.పది వేల సహాయం, మిషన్ కాకతీయ ద్వారా సాగునీరు అందించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ప్రమాద బీమా సదుపాయం ద్వారా ఐదు లక్షల నగదు మృతుడి కుటుంబానికి అందించామని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని అన్నారు. అధికాం చేపట్టిన కాంగ్రెస్ పా÷--టీకి ఇవన్నీ కనిపించడం లేదా అని అన్నారు. తెలంగాణలో అమలయిన అనేక పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయని తెలిపారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలనే సంకల్పంతో రైతుబంధు పథకం కింద పెట్టుబడి సాయం అందించే కార్యక్రమం దేశానికే ఆదర్శమని అన్నారు. ఎకరాకు రెండు పంటలకు రూ.10వేలు అందించడం ద్వారా రైతాంగాన్ని అప్పుల ఊబిలో నుంచి బయటకు తీసుకుని వచ్చే లక్ష్యమని చెప్పారు.


# అయోధ్య ప్రాణపత్రిష్ట రోజు మహాహారతి

ముంబై, అయోధ్య రామాలయ ప్రాణప్రతిష్ట కార్యాక్రమానికి చాలా మంది నేతలకు ఆహ్వానం అందలేదు. వీరిలో శివసేన(యూబీటీ) అధినేత ఉద్దవ్ ఠాక్రే కూడా ఒకరు. తనకు ఇంకా ఎలాంటి ఆహ్వానం అందలేదని ఠాక్రే ఇప్పటికే వెల్లడించారు. తాజాగా ఉద్దవ్ తన తల్లి జయంతి సందర్భంగా ఆమెకు నివాళు లు అర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. రామమందిర ఆలయం ప్రారంభోత్సవం రోజే తనతోపాటు తన పార్టీ నేతలు నాసిక్‌లోని కలారాం ఆలయానికి వెళ్లి అక్కడ గోదావరి నది ఒడ్డున మహాహారతి నిర్వహించనున్నట్లు చెప్పారు. తనకు శ్రీరాముని దర్శనం కావాలని అనిపిస్తే అయోధ్యను సందర్శిస్తానని పేర్కొన్నారు. అయోధ్య రామ మందిర నిర్మాణం, విగ్రహ ప్రతిష్టాపన గర్వించదగ్గ విషయమని, ఆత్మగౌరవానికి సంబంధించినదని తెలిపారు. జనవరి 22 సాయంత్రం 6.30 గంటలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, సానే గురూజీ నిరసనలు చేసిన కాలరామ్ సదర్శించి గోదావరి నది ఒడ్డున మహా హారతి నిర్వహిస్తాం' అని ఠాక్రే చెప్పారు.

# భారత్,మాల్దీవుల మధ్య ప్రధాని మోడీ టూర్ చిచ్చు

మాలే/న్యూఢిల్లీ : భారత్‌ను, ప్రధాని నరేంద్ర మోడీని కించపరుస్తూ వ్యాఖ్యలకు దిగిన ముగ్గురు మాల్దీవుల మంత్రులను పదవుల నుంచి తొలిగించారు. లక్షద్వీప్‌ను పర్యాటక విడిదిగా మరింత విస్తృతంగా ప్రచారం చేయాలనే భారత ప్రధాని నరేంద్ర మోడీ తపన, అక్కడ జరిపిన పర్యటన, విన్యాసాలు పలు రకాల పరిణామాలకు దారితీశాయి. ప్రధాని మోడీపై మరో పర్యాటక విడిది దేశం మాల్దీవుల మంత్రులు స్పందించడం, ఈ దశలో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. ఇది పలు విధాలుగా మలుపులు తిరిగింది. ప్రధాని మోడీని, భారతదేశానికి కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఇద్దరు ముగ్గురు మాలే మంత్రులు, ఎంపిలు, సీనియర్ అధికారుపై అక్కడి ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలకు దిగింది. మంత్రులను సస్పెండ్ చేశారు. అధికారులను పదవుల నుంచి తొలిగించారు.ఒక్కరోజు వ్యవధిలోనే ఈ పరిణామాలన్ని జరిగాయి. మంత్రులుగా ఉండి , సామాజిక మాధ్యమాల ద్వారా భారతదేశ ప్రధానిని దుర్భాషలాడుతూ స్పందించిన మంత్రులు మర్యం షుయినా, మైషా షరీఫ్, మహజూం మజీద్‌లను సస్పెండ్ చేశారు. వీరి అభిప్రాయాలు వ్యక్తిగతం , మాలే ప్రభుత్వంతో సంబంధం లేనివని ముందుగా మాల్దీవుల ప్రభుత్వం తెలిపింది. మాల్దీవుల విదేశాంగ మంత్రిత్వశాఖ తరఫున ఆదివారం ఓ ప్రకటన వెలువడింది. విదేశీ నేతలు, అత్యున్నత స్థాయిలోని వ్యక్తులను కించపరుస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా ఎంతటివారైనా స్పందించడం జరిగితే , అది సహించరానిదే అవుతుందని పేర్కొన్నారు. వీరి వ్యాఖ్యలు వారి వారి సొంతం అనుకుంటున్నాం. వీటితో ప్రభుత్వానికి సంబంధం లేదని తెలిపారు. లక్షద్వీప్‌లోని ప్రిస్టెన్ బీచ్ వద్ద ప్రధాని మోడీ విహార యాత్రకు దిగడం, సీవాక్ ఇతర విన్యాసాలకు పాల్పడి, లక్షద్వీప్ పర్యాటక విడిదిగా అనన్య సామాన్యం కావడానికి అన్ని అర్హతలతో ఉందని పేర్కొనడం, దిగిన ఫోటోల వీడియోలు వైరల్ చేయించడం వంటి పరిణామాలు క్రమేపీ మాల్దీవులకు , భారత్‌కు అగాధం పెంచాయి.వ్యక్తుల భావ ప్రకటన స్వేచ్ఛ అందరికీ వర్తిస్తుంది. అయితే ఇది ప్రజాస్వామిక రీతిలో , బాధ్యతాయుత తరహాలో ఉండాల్సిందే. చేసే వ్యాఖ్యలు విద్వేషపూరితం, ప్రతికూల ప్రభావితం అయితే వీటిని అనుమతించేది లేదని మాల్దీవుల విదేశాంగ శాఖ ప్రకటనలో తెలిపారు. మాల్దీవులు, ఇతర అంతర్జాతీయ భాగస్వామ్యపక్షాలు నడుమ సత్సంబంధాలను దెబ్బతీసే ఎటువంటి వ్యాఖ్యలను అయినా తాము అనుమతించేది లేదని ముందుగా తెలిపిన మాల్దీవుల ప్రభుత్వం తరువాత సదరు మంత్రులను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపింది. ప్రత్యేకించి పొరుగున ఉన్న భారతదేశంతో ఇప్పటి సంబంధాలు ఎప్పటినుంచో సాగుతున్నవి. వీటిని దెబ్బతీసే వ్యవహారశైలి అసంకల్పితం అయినా అనుచితం అవుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. మాల్దీవుల బదులు లక్షదీప్‌ను పర్యాటక విడిదిగా ఎంచుకుని తీరాలి. విదేశీ పర్యాటక ఆలోచనలకంటే ముందు స్థానిక పర్యాటక స్థలాలపై దృష్టి పెట్టాలని ప్రధాని వోడీ తమ సందేశంలో పేర్కొన్నారు.లక్షదీవులలో ఎక్కువ సేపు పర్యటించిన ఆయన పలువిధాలుగా దాదాపు అత్యంత సాహస, ఉత్తేజభరిత విన్యాసాలకు దిగారు. సముద్రంలో ప్రధాని మోడీ జరిపిన స్నోర్కెలింగ్ ఇతర విన్యాసాల ఫోటోలు సంచలనానికి దారితీశాయి. అయితే దీనిపై మంత్రుల వ్యాఖ్యలు ఉడుకుమోతుతనంగా ఉ న్నాయని నిరసనలువ్యక్తం అయ్యాయి. మాల్దీవుల ప్రతిపక్షాలు, దేశ మాజీ అధ్యక్షులు మెహమ్మద్ నషీద్ నుంచి కూడా తీవ్ర ఖండనలకు దారితీశాయి. మంత్రులు ఎంపిలు ఇతరుల వ్యాఖ్యలపై భారతదేశం స్పందించింది. భారత్‌లోని మాలే దౌత్యాధికారులను పిలిపించి వివరణ కోరారు. మరో వైపు మాల్దీవుల్లోని భారతీయ హైకమిషన్ కూడా ఈ అంశంపై తీవ్రస్థాయిలో స్పందిచింది.

ఇష్టమొచ్చిన రీతిలో మంత్రుల స్పందనలు



లక్షద్వీప్‌లో ప్రధాని మోడీ విన్యాసాలు పరమ చెత్తగా, అత్యంత వెకిలీగా విదూషికుడుగా, అంతకు మించి తోలుబొమ్మలోడిగా ఉన్నాయని పలువురు మంత్రులు ట్వీట్లకు దిగారు. ప్రత్యేకించి మంత్రి షూయినా మోడీపై, భారతదేశంపై పరుష పదజాలానికి దిగారు. ఈ దేశానికి పర్యాటక సామాజిక స్పృహ ఉందా? ఆ దేశానికి పర్యాటకానికి వెళ్లిన విదేశీయులు అక్కడి రోడ్లు చూసి జడుసుకుంటారు, వాష్‌రూంలకు వెళ్లి వస్తే రోజుల తరబడి అక్కడి దుర్వాసనలతో కళ్లు తేలేస్తారు. మరీ ఆ దేశ ప్రధాని ఏ ముఖం పెట్టుకుని తమ దేశానికి రావాలని పిలుపు నిస్తారు? ఇదంతా విదూషికుడి సర్కస్ బఫూన్ పద్ధతిగా ఉందని మంత్రులు మండిపడ్డారు. మొత్తం మీద భారత్‌కు చేతకాని తనం ఎక్కువ , వెర్రి ఆశలతో కొట్టుమిట్టాడుతోందని కూడా సీనియర్ అధికారులు ప్రధాని మోడీపైతిట్లకు దిగారు.భారత్‌కు పర్యాటక రంగం విషయంలో పలు సవాళ్లు ఉన్నాయి. మాల్దీవులను భారత్ ఏ కోశానా కూడా తట్టుకోలేదని కూడా మంత్రులు స్పందించారు ఇక్కడి రిసార్ట్‌లకు అక్కడి పర్యాటక స్థలాలకు పోలిక పొంతన లేదని కూడా మాల్దీవుల అధికారులు దాడికి దిగారు. సీనియర్ అధికారులతో పాటు మాల్దీవుల ఎంపి జహీద్ రమీజ్ కూడా తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రధాని మోడీ దేనికోసమో ఎగిరి గంతేసినట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. మంత్రులు ఇతరుల వ్యాఖ్యలను దేశ మాజీ విదేశాంగ మంత్రి అబ్దుల్లా షహీద్ కూడా ఖండించారు. ఇటువంటి భాషను వాడి ఎటువంటి సంకేతాలు ఇస్తారని ప్రశ్నించారు. మాజీ అధ్యక్షులు నౌషీద్ ప్రెసిడెంట్ మెహమ్మద్ ముయిజూ ప్రభుత్వం సరిగ్గా స్పందించాల్సి ఉందని హితవు పలికారు. ఇప్పటికే నష్టం జరిగిందని, వెంటనే దేశ అధ్యక్షులు స్పందించి, మంత్రులపై చర్యలకు దిగాలని, వారి వైఖరితో ప్రభుత్వానికి సంబంధం లేదని ప్రకటించాలని డిమాండ్ చేశారు. మాజీ ఉపాధ్యక్షులు అహ్మద్ అబీవ్ ఇతరులు కూడా ఈ ఘటనపై భారత్‌కు బాసటగా నిలిచారు. దేశంలోని మాల్దీవ్స్ నేషనల్ పార్టీ కూడా తీవ్రంగా స్పందించింది. కొందరి వైఖరి ఆమోదయోగ్యం కాదని పార్టీ తెలిపింది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో మాల్దీవులు భారతదేశానికి అత్యంత సమీప పొరుగుదేశంగా ఉంది. ఈ ప్రాంతంలో ఇరు దేశాల నడుమ పలు కీలకమైన సాగర్ అంటే హిందూమహాసముద్రంలో భద్రతా ప్రగతి వంటి పలు ఇన్నియేటివ్‌లలో భాగస్వామ్యం ఉంది. పైగా మాల్దీవుల పట్ల మోడీ ప్రభుత్వం ఇరుగుపొరుగు ప్రాధాన్యత క్రమంలో విశిష్ట స్థానం దేశంగా సాయం అందిస్తోంది.

"భారత్‌కు పర్యాటక సామాజిక స్పృహ ఉందా? ఆ దేశానికి పర్యాటకానికి వెళ్లిన విదేశీయులు అక్కడి రోడ్లు చూసి జడుసుకుంటారు, వాష్‌రూంలకు వెళ్లి వస్తే రోజుల తరబడి అక్కడి దుర్వాసనలతో కళ్లు తేలేస్తారు. మరీ ఆ దేశ ప్రధాని ఏ ముఖం పెట్టుకుని తమ దేశానికి రావాలని పిలుపు నిస్తారు? ఇదంతా విదూషికుడి సర్కస్ బఫూన్ పద్ధతిగా ఉంది."–ట్విట్టర్‌లో మాల్దీవుల మంత్రి షుయినా

# జిల్లాలను టచ్ చేస్తే.. ప్రతిఘటన..



హైదరాబాద్ : రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలను రద్దు చేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని.. ఒకవేళ అలా జరిగితే ప్రజలు ఊరుకుంటారా..? అని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి.రామారావు ప్ర శ్నించారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ జహీరాబాద్ పార్లమెంటు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో పలుఅంశాలపై కెటిఆర్ చర్చించారు. ఈ సం దర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ%ాా% రాష్ట్రంలో ఉ న్న జిల్లాల సంఖ్య తగ్గించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి కమిషన్ వేస్తామంటున్నారని చెప్పారు. ప్ర భుత్వం మీద విమర్శల విషయంలో మనం తొం దరపడడం లేదని పేర్కొన్నారు. మనం చేసిన అభివృద్ధిని తక్కువ చేసి చూపి అప్పుల పాలు చేశామని కాంగ్రెస్ వాళ్లే మొదట దాడి మొదలు పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు తమను విమర్శిస్తే వదిలి పెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

ప్రజల్లో కెసిఆర్‌పై అభిమానం చెక్కు చెదరలేదు

ప్రజల్లో కెసిఆర్‌పై అభిమానం ఏమాత్రం చెక్కు చెదరలేదని కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసిన వాళ్లు కూడా కెసిఆర్ సిఎం కానందుకు బాధపడుతున్నారని చెప్పారు. 2014 ఎన్నికల్లో అనివార్యంగా ఒంటరిగా పోటీ చేశామని, అప్పుడు సంస్థాగతంగా పార్టీ గట్టిగాలేకపోయినా ప్రజలు దీవించారని గుర్తుచేశారు. ఈసారి 119 సీట్లలో 39 సీట్లు గెలిచామని, ఇది చిన్న సంఖ్య ఏమీ కాదని పేర్కొన్నారు. మూడింట ఒక వంతు సీట్లు గెలిచామని చెప్పారు. జుక్కల్‌లో షిండే ఓడిపోతారని అస్సలు ఊహించలేదని, కేవలం పదకొండు వందల ఓట్లతో ఆయన ఓడిపోయారని పేర్కొన్నారు. నారాయణ్ ఖేడ్ నుంచి వచ్చిన కాంగ్రెస్ నేత గెలిచారన్నారు. ఇలాంటి విచిత్రాలు చా లా జరిగాయని అన్నారు. దళిత బంధు పథకాన్ని నిజాం సాగ ర్ మండలం మొత్తం ఇచ్చినా మిగతా వర్గాలు బిఆర్ఎస్‌కు ఓట్లు వేయలేదని చెప్పారు. ఒకరికి సాయం అందితే మరొకరు ఈర్ష పడేలా సమాజం తయారైందని కెటిఆర్ పేర్కొన్నారు. 'బంధు' పథకాల ప్రభావం బిఆర్ఎస్‌పై పడిందని చెప్పారు.

తెలంగాణ పదాన్ని మాయం చేసేందుకు కుట్రలు

బిఆర్ఎస్ బలంగా లేకపోతే మళ్లీ తెలంగాణ పదాన్ని మాయం చేసేందుకు పార్టీలు సిద్ధంగా ఉన్నాయని కెటిఆర్ పేర్కొన్నారు. తెలంగాణ కోసం కడుపు చించుకుని కొట్లాడేది బిఆర్ఎస్ మా త్రమేనని స్పష్టం చేశారు. నెల రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అప్రతిష్ట మూటగట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ఎంఎల్ఎలకు అప్పుడే నిరసన సెగలు మొదలయ్యాయన్నారు. అ ప్పుల బూచీ చూపించి హామీల నుంచి తప్పించుకోవాలని కాం గ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోం దని ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరుగబోతోందని, ఈ మూడు ముక్కలాటలో బిఆర్ఎస్‌కే పరిస్థితులు అనుకూలంగా ఉంటాయని తెలిపారు. కెసిఆర్ పట్ల సానుభూతి, కాంగ్రెస్‌కు దూరమైన వర్గాలు పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి బాటలు వేస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక తిరోగమన చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. బిఆర్ఎస్ సర్కారు తెచ్చిన పథకాలను రద్దు చేస్తున్నదని విమర్శించారు.

సిట్టింగ్‌లను మార్చి ఉంటే బాగుండేది

అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్‌లను మార్చి ఉంటే బాగుండేదనే అభిప్రాయం బలంగా ఉందని కెటిఆర్ చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో అలాంటి పొరపాట్లు జరగనివ్వబోమని అన్నారు. 1985 నుంచి -89-మధ్య ఎన్‌టిఆర్ ఎన్నో మంచి పథకాలు తెచ్చినా ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓడిపోయారని తెలిపారు.1989లో ఓడిపోయిన టిడిపి ఆ తర్వాత మొదటి విడతలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 21 ఎంపి సీట్లలో 19 గెలిచిందని చెప్పారు. మొన్న కాంగ్రెస్‌కు ఓటేసిన వాళ్లు కూడా ఇప్పుడు పునారాలోచనలో పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ 420 హామీల ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ఒత్తిడి పెంచుదామని కెటిఆ ర్ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ సీటును బిఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అన్నపుడు ఎత్తులు పల్లాలు తప్పవని చెప్పారు. 2009లో కేవలం 10 అసెంబ్లీ సీట్లే గెలిచామని, కెసిఆర్ దీక్షతో ఆరు నెలల్లోనే పరిస్థితి మారిందని, గులాబీ జెండా అంటే గౌరవం పెరిగిందని కెటిఆర్ గుర్తుచేశారు.

తెలంగాణ గళం వినబడాలంటే బిఆర్ఎస్ ఎంపిల సంఖ్య బలంగా ఉండాలి:

పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినబడాలంటే బిఆర్ఎస్ ఎంపిల సంఖ్య బలంగా ఉండాలని బిఆర్ఎస్ అగ్రనాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బిఆర్ఎస్ ఎంపిలు లోక్‌సభలో లేకపోతే కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆడిందే ఆటపాడిందే పాట అన్నట్టుగా ఉంటుందని విమర్శించారు. బిఆర్ఎస్ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. మనం అధికారం కోల్పోయినప్పటికీ కార్యకర్తల్లో మునుపటి ఉత్సాహమే ఉందని ఈ సమావేశాలు జరుగుతున్న తీరు సూచిస్తున్నదని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల ఓటమిని దిగమింగుకుని పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలనే పట్టుదల పార్టీ నాయకులు, కార్యకర్తల్లో కనిపిస్తున్నదని

# కన్న తండ్రే కాలనాగులా కాటేశాడు

హైదరాబాద్,కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రే ఆ యువతి పాలిట మృగాడయ్యాడు. లైంగికంగా వేధిస్తూ పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎవరికీ చెప్పొద్దని బెదిరించాడు. చివరికి భరించలేని బాధితురాలు, అమ్మా.. నన్ను నాన్న ఇలా చేస్తున్నాడంటూ తల్లికి చెప్పినా ఆమె పట్టించుకోలేదు. తండ్రిపై లేనిపోనివి చెప్పొద్దంటూ మందలించింది. ఇక దిక్కు తోచని స్థితిలో తండ్రి బారి నుంచి తప్పించుకునేందుకు ఆమె బయటకు రాగా.. అక్కడ కూడా మరో మృగాడు వేటాడాడు. తండ్రి నుంచి తప్పించుకునేందుకు ఆమె వేసిన అడుగులు మరింత ప్రమాదంలోకి నెట్టేశాయి. రైలులో పరిచయమైన ఓ యువకుడితో ప్రేమాయణం సాగినా, ఉపాధి ఆశతో మరో యువకుడి వెంట వెళ్లి మోసపోయింది. హైదరాబాద్ జీడిమెట్ల పరిధిలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.బీహార్ కు చెందిన ఓ కుటుంబం ఉపాధి కోసం వలస వచ్చి కుత్బుల్లాపూర్ లో నివాసం ఉంటున్నారు. వారికి ముగ్గురు పిల్లలు. కుమార్తె (18) తొమ్మిదో తరగతి వరకూ చదువుకుంది. కుటుంబీకులు కరోనా కారణంగా చదువు మాన్పించడంతో ప్రస్తుతం ఆమె ఇంటి వద్దే ఉంటోంది. ఈ క్రమంలో కొంతకాలంగా తండ్రి లైంగికంగా వేధించడం ప్రారంభించాడు. పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎవరికీ చెప్పొద్దంటూ కుమార్తెను బెదిరించాడు. అయితే, తండ్రి ఇలా చేస్తున్నాడంటూ కుమార్తె తన తల్లికి చెప్పగా ఆమె పట్టించుకోలేదు. తండ్రిపై లేనిపోనివి చెప్పొద్దంటూ కట్టడి చేసింది. దీంతో తండ్రి బారి నుంచి బయటపడాలని ఆమె అనుకుంది. గతేడాది దీపావళికి వీరి కుటుంబం బీహార్ నుంచి నగరానికి రైలులో వస్తున్న సమయంలో అదే రాష్ట్రానికి చెందిన సంతోష్ అనే యువకుడితో రైలులో ఆమెకు పరిచయం ఏర్పడింది. అదే సమయంలో ఇద్దరూ తమ సోషల్ మీడియా అకౌంట్ల వివరాలను షేర్ చేసుకున్నారు. ఇక అప్పటి నుంచి ఇద్దరూ ఇన్ స్టాలో చాట్ చేసుకునేవారు. ఈ క్రమంలోనే అతను బడంగ్ పేట గాంధీనగర్ లో ఉన్నట్లు చెప్పాడు. పరిచయం కాస్త ప్రేమగా మారగా.. గత నెల 26న సంతోష్ కలవాలని కోరడంతో సదరు యువతి సికింద్రాబాద్ వెళ్లింది. చెప్పకుండా బయటకు వెళ్లినందుకు తనను కొడతారనే భయంతో ఆమె మళ్లీ తిరిగి సికింద్రాబాద్ స్టేషన్ కే వెళ్లిపోయింది. అక్కడ రవి అనే వ్యక్తి ఫోన్ తీసుకుని సంతోష్ కు కాల్ చేసింది. సంతోష్ ఆమెను తన ఇంటికి రమ్మని పిలిచాడు. రవి సాయంతో అతని ఇంటికి వెళ్లగా.. మరుసటి రోజు ఆమెను తన ఇంటికి వెళ్లిపోవాలని సంతోష్ చెప్పాడు. దీంతో వెంట వచ్చిన రవిని తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని యువతి అడిగింది. అతను సరేనంటూ అమీన్ పూర్ లోని తన గదికి తీసుకెళ్లాడు. రెండు రోజులు అక్కడే ఉన్న ఆమెపై గత నెల 29న మద్యం మత్తులో రవి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అక్కడి నుంచి తప్పించుకున్న బాధితురాలు మరుసటి రోజు కుటుంబీకులకు ఫోన్ చేసి సికింద్రాబాద్ స్టేషన్ కు రావాలని చెప్పింది. వారు అక్కడికి చేరుకున్న తర్వాత జరిగిన విషయాన్ని వివరించింది. దీంతోయువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు యువతిని ఆరా తీయగా.. రవితో పాటు తన తండ్రి చేసిన అఘాయిత్యంపై పోలీసులకు వివరించింది. దీంతో పోలీసులు రవితో పాటు బాధితురాలి తండ్రిపై కూడా అత్యాచారం కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్ స్పెక్టర్ పవన్ తెలిపారు.

# మధ్యలో విజయమ్మ...!?

హైదరాబాద్, దివంగత నేత వైఎస్సార్ బతికి ఉన్న రోజులలో ఆయన ధర్మ పత్నిగా విజయమ్మ ఇంటి గడప దాటి బయటకు రాలేదు. ఆమెకు ఆ అవసరం కూడా లేదు. వైఎస్సార్ మూడున్నర దశాబ్దాల పాటు రాజకీయాల్లో ఉన్నారు. పలు మార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా రెండు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే ఏ రోజూ రాజకీయ భారం విజయమ్మ మీద పడలేదు. 2009లో వైఎస్సార్ అకస్మాత్తుగా ఈ లోకం వేదిక మాత్రమే విజయమ్మకు రాజకీయం అనివార్యం అయింది. ఆమె కొడుకు జగన్ కోసమే రాజకీయాల్లోకి వచ్చారు. అది ఆమెకు సుదీర్ఘ పోరాటం అయింది. 2014లో జగన్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆమె రాజకీయాన్ని అక్కడితో ఆపి ఉండేవారు. కానీ ఆయన నాడు ఓటమి పాలు అయ్యారు. 2019లో జగన్ గెలవాలని ఆమె కాలికి బలపం కట్టుకుని ఏపీ వ్యాప్తంగా తిరిగారు. వైఎస్సార్ సతీమణిగా ఆమె స్థానం జనంలో ప్రత్యేకం. అలా వైఎస్ విజయమ్మ ఏపీలో తిరిగి కొడుకు జగన్ ని సీఎం గా చూడాలని అనుకున్నారు. 2019 మే 30న జగన్ ప్రమాణం చేసిన నాడు ఆమె కళ్లలో ఆనందం కనిపించింది. ఇక రాజకీయాలకు స్వస్తి అని ఆమె అనుకుని ఉండవచ్చు. కానీ ఇంతలో కుమార్తె షర్మిల రాజకీయ ఆకాంక్ష బయటపెట్టుకున్నారు. రాజకీయాల్లో ఆమె ఉంటాను అని వైఎస్సార్సీపీని స్థాపించారు. తెలంగాణాలో ఆమె కలియతిరిగారు. మూడేళ్ళ పాటు పార్టీని నడిపి మూడు వేల ఏడు వందల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన ఆమె ఒక్క ఎన్నికల్లో పోటీ చేయకుండానే చాప చుట్టేశారు. అయితే విజయమ్మ కుమార్తె రాజకీయ ఆకాంక్షకు మద్దతు ఇచ్చి ఆమెతో పాటే వైఎస్సార్టీపీకి అండగా నిలిచారు. ఆమె 2022 జూలైలో ఏపీలోని గుంటూరులో జరిగిన వైసీపీ ప్లీనరీలో పార్టీ గౌరవ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. తన కూతురుకి అండగా నిలవాల్సిన సమయం అన్నారు. సరే తెలంగాణలో షర్మిల వెంట ఆమె ఉన్నా అభ్యంతరం లేదు. అక్కడ జగన్ పార్టీ లేదు. కానీ షర్మిల అనూహ్యంగా ఏపీ వైపు వస్తున్నారు. ఆమె కాంగ్రెస్ లో చేరి ఏపీ బాధ్యతలను స్వీకరించబోతున్నారు. ఆమె ఇపుడు పక్కా కాంగ్రెస్ మనిషి కాంగ్రెస్ చెప్పినట్లుగా నడవాలి. జగన్ కి వ్యతిరేకంగా షర్మిల రాజకీయ పోరాటం ఇక మీదట ఉండబోతోంది. మరి జగన్ విషయంలో షర్మిల ఏమైనా పంధా ఎంచుకోవచ్చు కానీ విజయమ్మ తీరు అలా కాదు కదా అన్నదే ఇపుడు చర్చ. ఆమెకు అయినా జగన్ షర్మిల అయినా ఒక్కటే అని అంటున్నారు. ఇదిలా ఉంటే విజయమ్మ దగ్గరకు హైదరాబాద్ టూర్ లో జగన్ భాగంగా దాదాపుగా నలభై నిముషాల పాటు లోటస్ పాండ్ వెళ్లి తన ఇంట్లో గడిపారు. తల్లీ కొడుకుల మధ్య ఏం జరిగింది అన్నది బయటకు తెలియదు కానీ ఏపీలో ఉన్న పొలిటికల్ హీట్. తన సొంత చెల్లెలే తన మీదకు ప్రత్యర్థిగా వస్తున్న తల్లితో జగన్ తప్పకుండా మాట్లాడుతున్నారని అంటున్నారు. అయితే షర్మిల విషయంలో విజయమ్మ ఏమీ చెప్పే పరిస్థితి లేదనే అంటున్నారు. ఆమె సొంత నిర్ణయాలే తీసుకుంటున్నారు. కాంగ్రెస్ లో చేరారు. మరి జగన్ ఆమెను ఏమి కోరి ఉంటారు అన్నది కూడా ప్రశ్నగా ఉంది. రేపటి రోజున షర్మిల కాంగ్రెస్ తరఫున ఎంత తిరిగినా ఒక ఎత్తు అయితే ఆమె వెంట విజయమ్మ ఉంటే మాత్రం వైఎస్సార్ లో సగభాగం కచ్చితంగా కాంగ్రెస్ తో ఉన్నట్లే. మద్దతు ఇచ్చినట్లే. జనాలు కూడా పాజిటివ్ గానే చూస్తారు. అందుకే విజయమ్మ షర్మిల వెంట తిరగకుండా ఉండాలని జగన్ కోరారా అన్న చర్చ నడుస్తోంది. విజయమ్మ ఇపుడు తటస్థంగా ఉంటేనే మేలు అన్న మాట కూడా ఉంది. అయితే ఆమెను అలా ఉండనిస్తారా అన్నది కూడా ప్రశ్నగా ఉంది. ఆమెను షర్మిల తన వెంట ప్రచారానికి రమ్మని పిలిచే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అదే విధంగా రేపాటి రోజున షర్మిల కడప ఎంపీగా కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తే అది విజయమ్మకు మరింత ఇబ్బందికరమైన పరిస్థితి. ఏపీ రాజకీయాల్లో విజయమ్మ కొడుకు పక్షమా లేక కూతురు పక్షమా అన్నదే ఇపుడు పెద్ద ఎత్తున చర్చకు వస్తోంది. ఏది ఏమైనా విజయమ్మకు రాజకీయంగా ఎన్నడూ లేని విచిత్ర పరిస్థితి ఏర్పడింది అని అంటున్నారు.

# చంద్రాయణగుట్ట కేంద్రంగా ఎయిర్‌పోర్టు మెట్రో



హైదరాబాద్,చాంద్రాయణగుట్ట కేంద్రంగా ఎయిర్‌పోర్టు మెట్రో విస్తరణ సాధ్యసాధ్యాలపై మెట్రో అధికారులు సుదీర్ఘంగా చర్చించారు. దీనికి సంబంధించి క్షేత్రస్థాయి పరిస్థిత లపై అధ్యయనం చేయాలని నిర్ణయించడంతో పాటు సమగ్ర డీపీఆర్‌లు రూపొందించాలని హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సంబంధింత అధికారులను స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెట్రో రెండో దశ, మూడవ దశ విస్తరణపై ఇటీవల మెట్రోతో సమీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందులో అత్యధిక మంది ప్రయాణీకులకు ఉపయోగపడే విధంగా మెట్రోరైలు ప్రాజెక్టును రూపొందించాలని సూచించడంతో పాటు హెచ్‌ఎండీఏ కమిషనర్‌తో సమన్వయం చేసుకుంటూ కొత్త ప్రతిపాదనలు తయారు చేసేందుకు మెట్రోరైలు ఎండీని సీఎంగా ఎంచుకున్నారు. ఈ మేరకు ఆదివారం బేగంపేటలోని మెట్రో రైలు భవన్‌లో హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 సవరణ రూట్ ప్రతిపాదనలపై మెట్రో ఎండీ ఇంజనీరింగ్ నిపుణులు, మెట్రోతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాగోల్-ఎల్‌బీనగర్-మైలార్‌దేవ్‌పల్లి-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఏ భాగం అనే అంశంపై ప్రధానంగా చర్చించారు. నాగోల్-ఎల్‌బీనగర్-మైలార్‌దేవ్‌పల్లి-ఎయిర్‌పోర్ట్ లైన్‌లో ఉన్న చంద్రాయణగుట్ట వరకు ఎంజీబీఎస్-ఫలక్‌నుమాను మరో ఒకటిన్నర కి.మీ పొడిగించడం, ఓల్డ్ సిటీటూ ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ కోసం ఇంటర్‌ఛేంజ్ స్టేషన్‌గా చాంద్రాయణగుట్టను అభివృద్ధి చేయడంపై చర్చించారు. అయితే చాంద్రాయణగుట్టలో ఇరుకైన రహదారి వెడల్పు, అక్కడ ఫ్లైఓవర్ ఉనికిని దృష్టిలో పెట్టుకొని రైలు రివర్సల్, స్టేబ్లింగ్ లైన్ల ఏర్పాటులో ఉన్న భవనాలు, సాధ్యమయ్యే సాంకేతిక పరిష్కారాలపై కూడా అధికారులు ఆలోచనలు చేశారు. దేశంలో అందుబాటులో ఉన్న ఇతర సిగలింగ్ టెక్నాలజీలు, కోచ్‌ల స్వీకరణకు వ్యతిరేకంగా ఒకే విధమైన సిగలింగ్, రైలు నియంత్రణ వ్యవస్థ, కోచ్‌లను అనుసరించడం వల్ల కలిగే లాభాల నష్టాలపై సుదీర్ఘంగా చర్చించారు. అదే విధంగా, కొత్త డిపోల స్థానం, కొత్త ఆపరేషనల్ కంట్రోల్ సెంటర్లు(ఓసీసీ), మైలార్‌దేవ్‌పల్లి-ఎయిర్‌పోర్ట్ రోడ్‌లో కొంత విస్తీర్ణంలో "ఎట్" మెట్రోను ఏర్పాటు చేయడానికి సాధ్యాసాధ్యాలు, పరిష్కారాలతో పాటు ముఖ్యంగా ఫేజ్-2లో ఖర్చు తగ్గింపును సాధించడానికి సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టు తక్కువ ఖర్చుతో మెట్రో అవసరం. . కొత్త రూట్లలో మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాలు, రైడర్‌షిప్‌ను పెంచడం కోసం వివిధ మెట్రోల ఉత్తమ పద్ధతులు, ఫేజ్-1 అభ్యాసాలను అధ్యయనం చేయడం ఎన్వీఎస్ రెడ్డి సీనియర్ ఇంజనీర్లు, కన్సల్టెంట్‌లను ఆక్రమించాయి. కొత్త మెట్రో స్టేషన్‌లో తగిన పార్కింగ్ సౌకర్యాలు, చివరి మైలు కనెక్టివిటీ, పాదచారుల సౌకర్యాలు, లగేజీ కోసం స్థలాలు మొదలైన వాటికి డీపీఆర్‌లను సిద్ధం చేసేటప్పుడు ప్రాధాన్యత ఇవ్వడానికి మెట్రో ఎండీ అధికారులను ఎంపిక చేసింది. సమావేశంలో చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ డీవీఎస్ రాజు, చీఫ్ సిగల్ అండ్ టెలికాం ఇంజినీర్ ఎస్.కె. దాస్, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.ఆనంద్ మోహన్, జనరల్ మేనేజర్లు ఎం.విష్ణువర్ధన్ రెడ్డి, బీఎన్ రాజేశ్వర్, కన్సల్టెన్సీ సంస్థకు చెందిన మెట్రో రైలు నిపుణులు.

# పార్లమెంట్ ఎన్నికల వరకు పిసిసి చీఫ్ రేవంతే

న్యూఢిల్లీ,పిసిసి అధ్యక్షపదవి విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఇప్పుడే తొందరపాటు నిర్ణయం తీసుకునే అవకావం కనిపించడం లేదు. పార్లమెంట్ ఎన్నికల వరకు పిసిసి చీఫ్‌గా రేవంత్ రెడ్డినే కొనసాగిస్తారన్న ప్రచారం సాగుతోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చిన రేవంత్ రెడ్డిని ఈ ఎన్నికల వరకు కొనసాగించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. పలువురి దృష్టి పిసిసి పదవివపై ఉన్నా.. ఇప్పటికిప్పుడు మార్చే అవకాశం లేదని అంటున్నారు. పార్లమెంటులో కనీసం 14 సీట్లు గెలవాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ముందుకు సాగుతోంది. సిఎం రేవంత్ ఇప్పుడు తన దృష్టినంతా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఎంపి సీట్లు సాధించడంపై పెట్టారు. కాంగ్రెస్ అధిష్టానం కూడా ఇదే కోరుకుంటోంది. అందువల్ల పిసిసి చీఫ్‌గా రేవంత్ రెడ్డినే కొనసాగించాలన్న నిర్ణయంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే పార్లమెంట్ ఎన్నికల వరకు రేవంత్ రెడ్డి సిఎంగాను, పిసిసి చీఫ్‌గానూ కొనసాగుతారు. పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన రేవంత్ రెడ్డిపై అధిష్ఠానం ఎంతో నమ్మకంగా ఉంది. అందుకనే ముఖ్యమంత్రి పదవితోపాటు పార్టీ పగ్గాలను కూడా ఆయన వద్దే ఉంచింది. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రిగా ఉన్నవారే పిసిసి అధ్యక్షుడిగానూ వ్యవహరించిన దాఖలాలు తక్కువ. ఇప్పటివరకూ తెలుగునాట ఒక్క సందర్భంలోనే అలా జరిగింది. మర్రి చెన్నారెడ్డి మొదటిసారి ముఖ్యమం త్రి అయిన ప్పుడు కొంతకాలం ఆయన పిసిసి అధ్యక్షుడుగానూ వ్యవహరించారు. ఆ తర్వాత మళ్లీ ఆ ఘనత రేవంత్ రెడ్డికే దక్కింది. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడిన తరుణంలో పిసిసి అధ్యక్ష పదవిని మరొకరికి కట్టబెడితే లేనిపోని వివాదాలు తలెత్తే ప్రమాదం ఉంది. పైగా అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపించిన రేవంత్, లోక్‌సభ ఎన్నికల్లోనూ విజయం చేకూరుస్తాడనే నమ్మకంతో పిసిసి అధ్యక్ష పదవిని మార్చకేడదన్న నిర్ణయంతో ఉంది. పార్టీపై కూడా రేవంత్ తనదైన శైలిలో పట్టు సాధిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కప్పల తక్కెడ అనీ, అసమ్మతులకు కేరాఫ్ అడ్రస్ అనీ పేరు. రేవంత్ కి ఈ విషయం ఇంకాస్త ఎక్కువే తెలుసు. అందుకనే మొదటి రోజునుంచీ పార్టీలో అందరినీ కలుపుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఎలాంటి భేషజాలకూ పోవడం లేదు. కాంగ్రెస్‌లో ఉన్న సీనియర్లను గౌరవిస్తూనే తను నిమిత్త మాత్రుడిని అన్న రీతిలో ముందుకు సాగుతున్నారు. వారందరిని మంత్రులుగా తీసుకున్నా కలుపుకుని పోతున్నారు. మొదటిసారిగా ప్రధాని మోడీని కలిసేందుకు అపాయింట్ మెంట్ లభించినప్పుడు, రేవంత్ ఒక్కరే వెళ్లి ప్రధానిని కలిసి ఉండవచ్చు. కానీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కూడా వెంటబెట్టుకుని వెళ్లారు. ఆ తర్వాత ఢిల్లీలో జరిగిన ప్రెస్ మీట్ లోనూ భట్టికి మైక్ ఇచ్చి మాట్లాడమన్నారు. తాను ప్రధానితో ఏం మాట్లాడననే విషయమై పార్టీలో వదంతులు రేకెత్తకూడదని ముందుచూపుతోనే ఆయన ఇలా చేశారు. అలాగే ఉత్తమ్‌తో కలసి వెళ్లిన్పుడు




కూడా ఇలాగేచేశారు. కేంద్రమంత్రులను కలిసిన వివరాలను ఉత్తమ్ వివరించారు. మంత్రులకు శాఖల కేటాయింపుల కూడా ఢిల్లీ పెద్దల అనుమతితోనే చేపట్టారు. గతంలో ముఖ్యమంత్రి ఏ నిర్ణయం తీసుకున్నా, మంత్రుల్లోనూ, ఎమ్మెల్యేలలోనూ అసమ్మతి మొదలయ్యేది. ఢిల్లీకి వెళ్లి ముఖ్యమంత్రిపై అధిష్ఠానానికి ఉన్నవీ లేనివీ కల్పించి చెప్పేవారు. ఈ సంస్కృతికి రేవంత్ చెక్ పెడుతూ, తన నిర్ణయాలకు ముందుగానే అధిష్ఠానం అనుమతి తీసుకుంటున్నారు. నామినేటెడ్ పదవుల విషయంలోనూ అయన అధిష్ఠానం అనుమతి తీసుకున్నారని, రేపోమాపో కొన్నిపోస్టుల భర్తీ జరుగుతుందనీ తెలుస్తోంది. మంత్రులలో చాలామంది కంటే వయసులో రేవంత్ చిన్నవారు. వయసులోనూ, పార్టీలోనూ తనకంటే అనుభవం ఉన్నవారనే ఉద్దేశంతో మంత్రులకు సముచిత గౌరవం ఇచ్చి ముందుకు తీసుకుని వెళుతున్నారు. ఇకపోతే లోక్‌సభ ఎన్నికల్లో సోనియా గాంధీని తెలంగాణనుంచి పోటీ చేయించాలన్న నిర్ణయం వెనక కూడా పార్టీ విజయం ఆధారపడి ఉంది. అదే జరిగితే, సోనియాగాంధీ ఇమేజీతో లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఎక్కువ సీట్లు గెలుచుకునే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాల అమలు రేవంత్ ప్రభుత్వానికి ఒక సవాల్ అనే చెప్పాలి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ప్రభుత్వం, సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపు జరపడం కత్తిమీద సాములాంటిదే. అయితే చిత్తశుద్ధితో ముందుకు సాగాలని నిర్ణయించడం ద్వారా ఒక్కో పథకాన్ని గట్టెక్కించవచ్చు. అందుకే పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ సాగాలి. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సమస్యలు సులువుగా పరిష్కరించుకోవచ్చు. అందుకే ఎంపి ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలవాలి. అప్పటివరకు రేంవత్ ఉంటేనే పార్టీ గట్టెక్కే పరిస్థితులు ఉన్నాయి.

# ప్రాజెక్టుల ఘనత వైఎస్‌దే...



కడప,రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చలువేనని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మరోమారు గుర్తు చేశారు. ఆనాడు జలయజ్ఞంతో అనేక ప్రాజెక్టును చేపట్టిన ఘనత వైఎస్‌దన్నారు. పైడిపాలెం రిజర్వాయర్ పనలను 90శాతం వైఎస్‌ఆరే పూర్తి చేశారన్నారు. అంతా తామే చేశామని చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టుల పేరు ఎత్తితేనే రాష్ట్ర ప్రజలందరికీ వైఎస్‌ఆర్ గుర్తుకు రావడం చంద్రబాబుకు తెలియదా అని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు నుంచి గండికోట వరకు 80 శాతం పనులు చేసిన ఘనత వైఎస్‌ఆర్‌దేనన్నారు. గండికోట నుంచి పైడిపాలెం ట్రయల్ రన్ చేసి నీరు ఇచ్చామంటే ఇచ్చినట్లు చెప్పుకోవడానికి టీడీపీ కుటిల రాజకీయాలు చేస్తోందన్నారు. జగన్ సిఎం అయ్యాక చేసిన హామీలను అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిగా అమలు చేయని ఘనత చంద్రబాబుదని అన్నారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగభృతి ఊసే లేదన్నారు. విభజన చట్టంతో పోలవరం ప్రాజెక్టును చేర్చి, కేంద్ర ప్రభుత్వమే ప్రాజెక్టు నిర్మాణ పూర్తి బాధ్యతలు చేపట్టాలని విభజన చట్టంలోనే ఉందన్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దాదాపు రూ. 5వేల 500కోట్ల రూపాయల ప్రాజెక్టు పనులు చేపట్టారన్నారు. రూ.16వేల కోట్ల రూపాయలు ప్రాజెక్టు నిర్మాణ అంచనాలను రూ.43 వేల కోట్లకు పెంచుకొని నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చి తన అనుయాయులకు ప్రజాధనాన్ని దోచి పెట్టాడని ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు వైఎస్ హయాంలో దాదాపు 80 నుంచి 90 శాతం పూర్తయిన విషయం చంద్రబాబు మరచిపోయారని ఎద్దేవా చేశారు. సామాజిక బాధ్యతతో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి దేశంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే అని తెలిపారు. రాష్ట్రంలో అధికారం చేపట్టాక కులమత వర్గ విభేదాలు లేకుండా పరిపాలన సాగించారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నాడు-నేడు పథకంలో విలేజ్‌క్లినిక్‌లు సామాజిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి దేశంలోనే ఆదర్శం అన్నారు. ప్రజా ఆరోగ్యం పట్ల ఆయన చూపుతున్న శ్రద్ధ అమోఘం అని ఆయన పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి వర్గాన్ని ఆదరిస్తూ చట్టపరంగా ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తూ పరిపాలన చేయడం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమయిందన్నారు. అతి సామాన్యుడు కూడా చట్టాలగురించి, న్యాయాల గురించి పోలీస్‌స్టేషన్‌లకు వెళ్లకుండానే ఫిర్యాదులు చేసే వెసులుబాటు ప్రజా పరిపాలనలో రావడం ఎంతో శ్రేయస్కరం అయిందని తెలియజేశారు.

# జనసేన చాలు..బీజేపీ వద్దు!



అమరావతి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపితో పొత్తు పెట్టుకునే విషయం మీద తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పెద్దగా ఆసక్తి చూపుతున్నట్లు కనబడటం లేదు. పొత్తులో భాగంగా పవన్ కల్యాణ్ నాయకత్వంలోని జనసేన తో సీట్ల సర్దుబాటు దాదాపుగా కొలిక్కి వచ్చింది. జనసేనకు పాతిక అసెంబ్లీ , రెండు లోకసభ స్థానాల కేటాయింపునకు ఒప్పందం కుదిరినట్లు వార్తలు వినవస్తున్నాయి. ఈ తరుణంలో బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి తాము తెలుగుదేశం, జనసేన కూటమితో కలిసే ఎన్నికలకు వెడతామని ప్రకటించడం ఏపీ రాజకీయాలను ఒక కుదుపు కుదిపినట్లయ్యింది. తెలుగుదేశం, జనసేన మధ్య సీట్ల సర్దుబాటు కూడా దాదాపుగా పూర్తయిన తరువాత పురందేశ్వరి చేసిన ప్రకటనను తెలుగుదేశం పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. అదీ కాక ఒక వైపు పురందేశ్వరి పొత్తు అని గట్టిగా చెబుతుంటే, కొందరు నేతలు మాత్రం పొత్తు ప్రతిపాదన తెలుగుదేశం నుంచే రావాలంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. అంతే కాకుండా బీజేపీ నాయకులు కొందరు పొత్తులో అత్యధిక స్థానాలను డిమాండ్ చేస్తూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఏపీలో బీజేపీకి ఉన్న బలం కానీ, ఓటు స్టేక్ కానీ దాదాపు శూన్యం అని చెప్పవలసి ఉంటుంది. ఆ విషయం బీజేపీకి కూడా స్పష్టంగా తెలుసు. ఇక ఇప్పుడు ఈ పరిస్థితుల్లో బీజేపీని క లుపుకుంటే మైనారిటీ ఓట్లు దూరమయ్యే అవకాశాలున్నాయని తెలుగుదేశం కనిపిస్తోంది. బీజేపీ పొత్తులో లేకుండా అన్ని స్థానాలలోనూ పోటీ చేసినా ఆ పార్టీ ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ వ్యతిరేక ఓటును కూడా చీల్చే అవకాశాలు లేవన్నది పరిశీలకుల విశ్లేషణ. కేవలం తెలుగుదేశం అధికారంలో ఉంది, మరో సారి కేంద్రం అధికారం చేపట్టే అవకాశం ఉంది. అందుకే బీజేపీని కలుపుకు పోయే విషయంలో చంద్రబాబు పునరాలోచనలోపడ్డారని తెలుగుదేశం వర్గాల ద్వారానే చూపిస్తున్నారు. మొదట బీజేపీతో పొత్తు కోసం చంద్రబాబు సానుకూలంగానే ఉన్నారు. సానుకూలంగా ఉన్నారనే కంటే పొత్తు ఉంటే బెటర్ అన్న అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేశారని చెప్పొచ్చు. అందుకే బీజేపీతో తనకు విభేదాలు లేవనీ, గతంలో అంటే ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం అధికారంలో ఉన్న ఎన్డీయే నుంచి బయటకు వచ్చేయడానికి విభజన చట్టంలోని హామీల అమలులో తీవ్ర జాప్యమే కారణమని కూడా స్పష్టం చేశారు. అయితే ఇప్పుడు బీజేపీతో పొత్తు పక్కన పెట్టి తెలుగుదేశం, జనసేన మరింత బలోపేతం అయ్యి, సమన్వయంతో పార్టీల ఓట్ల బదలాయింపు జరిగేలా చూసుకోవడంపైనే దృష్టి పెట్టారు. మరో వైపు జనసేనాని కూడా మోడీ ఆశీస్సులు ఉన్నాయని ఓ వంక అంటూనే ఆ పార్టీ నిర్ణయం వచ్చే వరకూ వేచి ఉండకుండా తెలుగుదేశంతో పొత్తు ప్రకటించడమే కాకుండా సీట్ల సర్దుబాటు కూడా అయిపోయింది. అంటే వచ్చే ఎన్నికలలో బీజేపీతో పొత్తు లేకుండానే, అంటే ఆ పార్టీతో సీట్ల సర్దుబాటునే ఎన్నికలకు వెళ్లడానికి తెలుగుదేశం, జనసేన దాదాపుగా నిర్ణయానికి వచ్చేశాయని చెప్పవచ్చు. అయితే జాతీయ పార్టీ, పైగా అధకారంలో ఉన్నమన్న దర్పంతో బీజేపీ ఒక వైపు పొత్తుకు తహతహలాడుతూనే విడిచి సాము చేసిన చందంగా సీట్లు కోరుతోంది. పార్టీ రాష్ట్ర మాత్రం సీట్ల విషయంలో పట్టువిడుపులు ప్రదర్శించాలని, రాష్ట్రంలో పార్టీ బలానికి తగినట్లుగా ఒకటి రెండు స్థానాలతో సంతృప్తి చెంది పొత్తు కుదుర్చుకోవాలని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే జనసేన నాయకుడు నాదె మనోహర్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో ఇరువురి మధ్య పొత్తు విషయంలో జరిగిన చర్చలు. పైకి బీజేపీ ఇన్ని స్థానాలు, అన్ని స్థానాలూ అని డాంబికంగా ప్రకటనలు చేస్తున్నా.. 2014 ఎన్నికలలో పొత్తుల్లో భాగంగా తెలుగుదేశంపార్టీకి పది అసెంబ్లీ స్థానాలు ఇస్తే చాలని చెబుతున్నట్లు. అయితే లోక్ సభ స్థానాల విషయంలో మాత్రం ఒకింత గట్టిగా పట్టుబడుతున్నట్లు చెబుతున్నారు. అరకు, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, రాజంపేట, హిందూపూర్ లోకసభ స్థానాలను కేటాయించాలని బీజేపీ పట్టుబడుతున్నట్లు సమాచారం. పది అసెంబ్లీ స్థానాలు బీజేపీకి కేటాయించే పరిస్థితి లేదని తెలుగుదేశం వర్గాలు చెబుతున్నాయి. 2014 అన్ని స్థానాలు కేటాయించడానికి తెలుగుదేశం అంగీకరించడానికి కారణం అప్పట్లో జనసేన ఎన్నికల బరిలో లేదు. బయట నుంచి మద్దతు ఇచ్చింది. ఇప్పుడలా కాదు. ఆ పార్టీ పొత్తులో భాగస్వామి. పైగా బీజేపీ కంటే ఎన్నో రెట్లు ప్రజాబలమే కాకుండా ఓటు బ్యాంకు కూడా ఉన్న పార్టీ. ఈ పరిస్థితుల్లో బీజేపీ కనీసం ఒక శాతం ఓటు లేని పది స్థానాలు కేటాయించే పరిస్థితి తెలుగుదేశం పార్టీకి ఉండదు. అందుకే బీజేపీతో సీట్ల విషయంలో బేరసారాలు ఆడటం ఆ పార్టీని పొత్తుకు దూరంగా ఉంచడమే మేలని చంద్రబాబు కంటే ఎక్కువగా చూస్తున్నారని పరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు. అన్నిటికీ మించి వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరి ఏపీ రాజకీయాలలో చురుకుగా వ్యవహరించనుండటం కూడా బీజేపీతో పొత్తు విషయంలో చంద్రబాబు పునరాలోచనలో పడ్డారని అంటున్నారు. షర్మిల ప్రభావం కాంగ్రెస్ పార్టీని ఏపీలో విజయతీరాలకు చేర్చే అవకాశాలు లేవుగానీ పెద్ద సంఖ్యలో వైసీపీ ఓట్లను చీలుస్తుందని చంద్రబాబు గట్టిగా చెప్పారు. అందుకే ఇప్పుడు బీజేపీని పొత్తులోకి తీసుకుని కొన్ని సీట్లు వారి కోసం త్యాగం చేయాల్సిన అవసరం పెద్దగా లేదన్నది ఆయన భావనగా మారింది. అన్ని మించి గత నాలుగున్నరేళ్ల కాలంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ రాష్ట్రంలో జగన్ అరాచక, అస్తవ్యస్త పాలనకు అన్ని రకాలుగా అండగా నిలబడి వచ్చిందన్న భావన ప్రజల్లో బలంగా ఉందనీ, ఈ పరిస్థితుల్లో బీజేపీతో పొత్తు కుదుర్చుకోవడం అంటూ సానుకూలంగా ఉన్న వాతావరణాన్ని చేజేతులా పాడు చేసుకోవడమే అవుతుందని పరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు. పలు సర్వేలు తెలుగుదేశం కూడా, జనసేన కూటమితో బీజేపీని కలుపుకుంటే లాభం కంటే నష్టమే ఎక్కువ. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు బీజేపీతో పొత్తు విషయంలో వెనక్కు తగ్గారని, పునరాలోచనలో పడ్డారని అంటున్నారు.

# అయోధ్యలో శరవేగంగా ప్రాణప్రతిష్ఠ ఏర్పాట్లు



అయోధ్య,అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ఠకు ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. జనవరి 22న జరిగే ఈ మహత్తర కార్యక్రమానికి హాజరుకావల్సిందిగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్.. దేశవ్యాప్తంగా ప్రముఖులకు ఆహ్వానాలు పంపుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా 6,000 మందికి పైగా ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉంది. మరికొద్ది రోజుల్లో అయోధ్యలో జరగనున్న రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరి 16 నుంచి ప్రారంభమయ్యే విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జనవరి 22 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో భద్రతా సిబ్బందిని అయోధ్య లోని వివిధ ప్రాంతాల్లో మోహరించనున్నారు. డీజీపీ ప్రశాంత్ కుమార్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం జనవరి 22న ఆలయ విధుల్లో పాల్గొనే పోలీసులెవరూ స్మార్ట్ ఫోన్‌లను ఉపయోగించకూడదు. అలాగే ఈ వేడుక ముగిసిన నాలుగు రోజుల తర్వాత జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో భద్రతా సిబ్బంది స్మార్ట్ మొబైల్ ఫోన్‌లను ఉపయోగించకూడదని డీజీపీ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. రామమందిర సముదాయానికి సంబంధించిన సమగ్ర భద్రతా ఏర్పాట్లలో భాగంగా ఈ ప్రాంతాన్నంతటినీ రెడ్, ఎల్లో జోన్‌లుగా విభజించారు. రామజన్మభూమి కాంప్లెక్స్‌ను రెడ్ జోన్‌లో ఉంచారు. 6 కంపెనీల సీఆర్‌పీఎఫ్, 3 కంపెనీల పీఏసీ, 9 కంపెనీల ఎస్ఎస్ఎఫ్, 300 మంది పోలీసు సిబ్బంది, 47 మంది అగ్నిమాపక సిబ్బంది, 38 మంది ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, 40 మంది రేడియో పోలీసు సిబ్బందికి రామాలయం, దాని ప్రాంగణం భద్రత బాధ్యతలు అప్పగించారు. అయోధ్య భద్రతకు రూ.90 కోట్ల బ్జడెట్ కేటాయించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద అయోధ్యలో ఏఐ ఆధారిత వ్యవస్థను కూడా అమలు చేయనున్నారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌కు చెందిన రెండు బృందాలు, రెండు విధ్వంసక నిరోధక దళాలు, పీఏసీకి చెందిన ఒక కమాండో యూనిట్, ఎటీఎస్, ఎస్‌టీఎఫ్‌లకు చెందిన ఒక్కో యూనిట్, ఎన్ఎస్‌జీతో సహా సెంట్రల్ ఏజెన్సీలను కూడా ఆలయ భద్రత విధుల్లో మోహరించనున్నారు. ఎల్లో జోన్‌లోని కనక్‌భవన్, హనుమాన్‌గఢి ప్రాంతాల్లో కూడా పటిష్ట భద్రత ఉంటుంది. ఎల్లో జోన్‌లో 34 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు, 71 మంది హెడ్ కానిస్టేబుళు , 312 మంది కానిస్టేబుళ్లు భద్రతను పర్యవేక్షించనున్నారు.

## ఎస్మా ప్రయోగం దారుణం: లోకేశ్

అమరావతి,తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 26 రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడంపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జీవో నెం.2ను తక్షణమే ఉపసంహరించుకోవాలని.. అంగన్వాడీల ఉద్యమానికి టిడిపి పూర్తి మద్దతిస్తుందని చెప్పారు. అమ్మనే గెంటేసిన వ్యక్తికి అంగన్వాడీల విలువ ఏం తెలుసని విమర్శించారు.

# అభయ హస్తం దరఖాస్తుదారులకు తెలంగాణ పోలీసుల హెచ్చరిక

హైదరాబాద్: హైదరాబాద్ సైబర్ నేరస్థులు కొత్తరకం మోసాలకు తెరలేపారని, అలర్ట్ గా ఉండాలని పోలీసులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలనలో అభయ హస్తం దరఖాస్తుదారులను లక్ష్యంగా చేసుకుని సైబర్ అటాక్స్ జరుగుతున్నట్లు సమాచారం. దరఖాస్తుదారులకు ఫేక్ ఫోన్ కాల్స్ వస్తున్నాయని చెప్పారు. అభయహస్తం దరఖాస్తులకు కేటుగాళ్లు ఫోన్ చేసి మీకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, గ్యాస్ సిలిండర్ మంజూరైందని చెబుతారని వివరించారు. దరఖాస్తుల్లో వివరాలను చెప్పి నమ్మిస్తారని, ఆపై ఫోన్‌కు ఓటీపీ అని, ఆ నెంబర్ చెప్పాలని అడుగు వచ్చిందని. పథకం వచ్చిందని నమ్మి ఓటీపీ చెబితే మీ ఖాతాలోని సొమ్ము మాయం అవుతుందని. మొబైల్ ఫోన్ కు వచ్చే ఓటీపీలను ఎవరికీ షేర్ చేయడాన్ని పోలీసులు సూచిస్తున్నారు.ప్రజాపాలన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి అభయహస్తం దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఐదు గ్యారంటీల అమలుకోసం ఈ అప్లికేషన్లు స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు రోజుల పాటు నిర్వహించిన ప్రజా పాలన విశేష స్పందన లభించింది. మొత్తంగా 1.25 కోట్ల దరఖాస్తులు



వచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి. అయితే, వివిధ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిపై ప్రస్తుతం సైబర్ నేరస్థులు కన్నేశారని పోలీసులు చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి ఫోన్ నమ్మించి, బ్యాంకు ఖాతాలోని సొమ్మును కాజేసే ప్రయత్నం చేసింది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com